Reg. No. 1118. వివిధత్రిక రెండు ఆణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 4-8-43 No. 105

సిసిలీలో మరికొన్ని పట్టాలు మిత్రసేనల స్వాధీనం

కెటానియా ప్రాంతంలో మిత్రసైనికుల పురోగమనం

సిసిలీయుద్ధాన్ని గురించి బ్రిటిషు ప్రధానిప్రకటన

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 3:—

జర్మను సైన్యశ్రేణిలోనే మధ్యభాగంగా ఉన్న రిగాల్బుటో అను ముఖ్యమైన పట్టణమును కెనడాసేనలు పట్టుకొనెను, కెటానియా మార్గాణము ప్రధాన యుద్ధరంగంగా ఉన్నది. ఈ కెటానియా మార్గాణములోని పశ్చిమప్రాంతంలోనికి మిత్రసేనలు చొచ్చుకొనిపోయినవి. ఉత్తరమున సాన్‌స్టిఫానో మొదలుకొని కటానియా దక్షిణప్రాంతమునకు విస్తరించియున్న శత్రుసేనలశ్రేణిలో రిగాల్బుటో మధ్యలో కేంద్రస్థానముగా నున్నది. ఇదే రెండు మూడు రస్తాలకు కూడలిస్థానం ఉన్నది. కాటీనానూవామీద డిట్టాయినో నదివెంట కాటానియాకు దక్షిణంగా పోయే రోడ్డు ఇచటనుండి పోవుచున్నది.

కాటీనానూవావద్ద అష్టకష్టనైన్య పోరాటం

బ్రిటిషు అష్టమసైన్యం కాటీనానూవా అను ముఖ్యమైన పట్టణము చుట్టును శత్రుసేనలతో యుద్ధము చేయుచున్నవి. ఈ పట్టణము డిట్టాయినో నదిమీద సెంటూరైపుకు నైరృతిగా 6 మైళ్లలో నున్నవి. అష్టమ సైన్యం రామక్కానండియు, రస్సాసానండియు ముందుకు పోయి యుద్ధంచేయుచున్నది. కాని మిత్రసేనలు ముందుకువచ్చుటకు వీలులేకుండా నిరోధించుటకై పంటల నన్నింటిని జర్మనులు ధ్వంసంచేసిరి. రస్తాలను నిర్మూలించిరి. క్రీసుదీబిలో ఆకాశగోడులతో దిగియుండిన జర్మనయోధులంతా మొండిపట్టుదలతో పోరాడియుండిరి. నేడు సిసిలీలోని జర్మను ఆకాశయోధులు కూడా అంత మొండిపట్టుదలతోనే పోరాడుచున్నారు.

అగిరావద్దకు మిత్రసేనచేరెను

డిట్టాయినోనదినిదాటుటకు ఉత్తరభాగంలో ఒక మంచి రేవుస్థలము మిత్రసేనల వశమైయున్నది.

పర్వతారణ్య ప్రాంతములగుండా తీవ్రంగా పోరాడి పోరాడి మనసేనలు అగిరామైదాన సమీపమునన్నున్నకొన్ని ఎత్తయిన స్థలములను ఆక్రమించగల్గెను.

జర్మను సైనికులు విశేషంగా మరణించిరి.

ట్రాయినాను అమెరికనుసేనలు పట్టుకొన్నందున ట్రాయివాకున్నూ మిస్ట్రెట్టాకున్నూ మధ్యగా అమెరికనుసేనలు ముందుకు చొచ్చుకొనిపోగల్గెను. అందువల్ల జర్మను సైనికశ్రేణియొక్క ఉత్తర పార్శ్వంలోని పటాలములు వెనుకకు మరలిపోయెను.

మెస్సీనాముట్టడి ఆరంభమైనది

ప్యారిసు రేడియోలో మిలిటరీ వార్తా విమర్శకుడగు జీన్ పాక్విసు ఇట్లు ప్రకటించెను:—

మెస్సీనాముట్టడి ప్రారంభమైనది. మెస్సీనావైపుకు మిత్రసేనలు దండెత్తి వచ్చుచుండుటవల్ల కటానియా రంగ యుద్ధము అప్రధానమైపోయినది. మిత్రసేనలు పెద్ద విమానదళముతోను బ్రహ్మాండమైన ఫిరంగుల దళముతోను ముందుకు సాగిపోవుచున్నవి.

ఆల్జీర్సు రేడియో శుక్రవారాత్రి యిట్లు ప్రకటించెను. మిత్రసేనల మెట్టపటాలములు నేడు కాటానియాకు వాయవ్యంగా 18 మైళ్లలోనున్న అడ్రానోవీధుకు దండెత్తిపోవుచున్నవి.

కామన్సుసభలో చర్చిలు ప్రధాని ప్రకటన

జెస్టుమిన్‌స్టరు, ఆగస్టు 3:—

నేడు మంగళవారము కామన్సుసభలో చర్చిలుగారు ఇట్లు ప్రకటించిరి:—

ఆదివారం వాయంకాలం సిసిలీలో మిత్రసేనలు తీవ్రంగా దండెత్తుట ప్రారంభించెను. నిన్నటి దినమంతేగాక నిరంతరగా యుద్ధం జరుగుచునే యున్నది. పట్టణమీద్గులలో కూడా తీవ్రపోరాటం జరిగి మిమ్మట 78 వ డివిజను సేన ఒక పట్టణమును ఆక్రమించెను. కుడివైపున 51-వ డివిజను ముందంజ చేయుచున్నది. ఎడమవైపున కెనడాసేన రిగాల్బుటోను ఆక్రమించెను ఉత్తరమున అమెరికనుల 7 వ సేన ట్రాయినాను నిన్న స్వాధీనంకావించుకొనెను. శత్రువులు అనేక కలాపాలను ధ్వంసంచేసినప్పటికి, కొన్నిస్థానాలు మిత్రసేనల ముందుకు పోవుచున్నవి. అక్కడ్జాండరు సేనాని స్వయం గా సేనలను నడిపించుచున్నాడు.

78 వ డివిజనుసేన ఆక్రమించిన పట్టణపు పేరు సెంటూరైపు.

బ్రిటనుకు అమెరికను నావల మార్పు

కామన్సులో చర్చిలు ప్రకటన

వెస్టుమిన్‌స్టరు, ఆగస్టు 3:—

యుద్ధకాలపు పనులకుగాను తాత్కాలికముగా రెండువందలవరకు అమెరికను వరద నావలు నెలకు కనీసం 15 చొప్పున రాబోవు 10 నెలలలో బ్రిటనుకు మార్చబడునని విన్‌స్టన్ చర్చిలుగారు రేవాళ కామన్సు సభలో ప్రకటించిరి.

యీ ఏర్పాటుకుగాను ఏడైనా డబ్బు ముట్టుకోవలసియుండునా యని అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ అట్టి ఏర్పాటు ఏదీ లేదని చర్చిలుగారు చెప్పిరి. అన్నిసేనల ప్రయోజనమునకుగానే సర్వవస్తువులు ఉపయోగించుకొనే పద్ధతి అవలంబింపబడుచున్నదనియు, ఇదే యేర్పాటు కెనెడా ప్రభుత్వంతోడా చేయ ఉద్దేశించి యున్నదనియు చెప్పిరి

మూండా యుద్ధము

జపానుసేనల తుదిరక్షణల ఛేదింపబడెను

లండను, ఆగస్టు 3:—

పైరుతి ఫెసిఫికు మిత్రశాఖాలయమున ఒక సైనికోద్యోగి యిట్లు చెలిపెను. మూండా రిమా నాశ్రయంవద్ద జపాను సేనల ఆఖరురక్షణలను అమెరికను సేనలు భేదించి వస్తున్నవనియు, పోరాటం చరమఘట్టమున సాగుచున్నదనియు చెప్పెను. తమ సేనలను బలపరుచుకొనుటకు జపానువారు ప్రయత్నించినట్లును, అమెరికను సైనికులు తమ ఫిరంగులను గొంగలు యితర ఆయుధాల సహాయంతో జపాను సేనలకు విశేషముగా నష్టంకలిగించినట్లును అతడు వెల్లడించెను.

భారత సైనికోద్యోగుల వేతనములు బ్రిటిషర్లతో సమంగా వుండవలెను

స్టేటుకవున్సిలులో కుంజ్రూ ప్రభృతుల వాదనలు

భారత సర్వసేనాని ప్రత్యుత్తరము

హృదయనాథ కుంజ్రూ



న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

విదేశములలో పోరాడుచున్న ఇండియన్ కమిషన్డు ఆఫీసర్ల జీతములు భారతసేనయందలి బ్రిటిషు ఆఫీసర్ల జీతములతో సమానముగా నుండవలెననియు, విదేశములలో పోరాడుచున్న సైప్రాయి కమిషన్డు ఆఫీసర్లయొక్కయు, సామాన్య సైనికుల యొక్కయు జీతములు భారతసైనికులతో కలిసి పోరాడు బ్రిటిషు సైనికాధికారుల యొక్కయు, సామాన్య సైనికుల జీతములతో సమానముగా నుండవలెననియు నేడు స్టేట్ కౌన్సిలులో పండిత హృదయనాథ కుంజ్రూగారు ప్రతిపాదించిన తీర్మానము 24-10 వోట్లచే నిరాకరింపబడెను.

పండిత కుంజ్రూ ప్రతిపాదనము

తీర్మానమును ప్రతిపాదించుచు పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి:—

ఈసమస్యను పరిష్కరించుటకు వెంటనే చర్య గైకొనుటవరమని యిటీవల మధ్యప్రాచ్యమునకు వెళ్లి స్థితిగతులను స్వయముగా చూచుటవల్ల నేను గ్రహింపగలిగితిని. మధ్యప్రాచ్యమునందలి భారతసైనికాధికారులు చాలా అసంతృప్తిజెందియున్నారు. కలిసి పనిచేయు ఇద్దరి జీతములలో నింత తారతమ్యమెందు కుండవలెను? సూడాన్ సింహళ సైనికాధికారుల జీతములకంటె తమ జీతములు తక్కువగానున్నవని భారత సైనికాధికారులు నాతో చెప్పిరి. భారత సైనికుల జీతభత్యములకు సంబంధించిన సమస్యను సర్వసేనాధిపతి సర్వతో ముఖముగా విచారించుచున్నాడని నమ్ముచున్నాను. ఐనను, వెంటనే చర్య గైకొని భారతసైనికుల యిబ్బందులను తొలగించు టవసరమని తలచుచున్నాను.

మధ్యప్రాచ్యమునకు వెళ్లివచ్చిన సర్దార్ సర్ భూలాసింగుగారు తీర్మానమును, పండిత కుంజ్రూగారి వాదమును బలపరిచిరి.

సర్ ఏ. సి. పాత్రో, లాలా రామశరణ దాస్, పొన్నాగారులు తీర్మానమును సమర్థించిరి.

సర్వసేనాధిపతి ప్రత్యుత్తరం

తీర్మానముపై భారత సర్వసేనాధిపతి యిట్లు చెప్పెను:—

భారతసైనికుల క్షేమమును సంతృప్తిని కాంక్షించి యొక్కవగా పాటుపడుచుండుదను. ఒక దేశసైనికుల జీతములు చాలా వరకు ఆ దేశముయొక్క ఆర్థికస్థితిపైనన, సివిల్ ఉద్యోగులు పుచ్చుకొను జీతములపైనను ఆధారపడియుండును. ఈ రెంటికి అవినాభావసంబంధము కలదు. ఉదారభావము చూపవలెనను ఉద్దేశ్యముతో త్వరపడి చర్య గైకొన్నయెడల మన ఉద్దేశ్యము సకే భంగము నాటిల్లును. మనకుగల ద్రవ్యమునుగూడ విచారింపవలసియుండును. కాని నా వాదమును దీనిపై ఆధారము చేసికొనుటలేదు. నేను భారత సర్వసేనాధిపతిగా నున్నంతకాలము భారత సైనికుల జీతభత్యముల విషయమై అత్యంత శ్రద్ధ వహించి యుందును. యుద్ధరంగములో శౌర్యసాహసములతో పోరాడు భారతసైనికులకు తగిన ప్రతిఫలు మొసంగుటకు నేను సర్వదా ప్రయత్నించెదను.

భారతసైనికాధికార్ల అసంతృప్తి

తీర్మానోద్దేశ్యము యెడల నాకు సంపూర్ణ మగు సానుభూతి కలదు. కాని దానిలోని సూచనలు భారతసేన కంతటికిని నేను పరిశీలించుచున్న సూచనలలో నొకభాగము మాత్రమే యైయున్నవి. తేడాలున్నవి. ఈ విషయము అందరికిని తెలిసినదే. ఈ తేడాల మూలకముగా కొంతమంది ఆఫీసర్లకు అసంతృప్తి కలిగియుండవలెనను విషయము గూడ అందరికిని తెలిసియే యున్నది.

ఇట్టి తీర్మానమును అంగీకరింప జాలనందుకు సభవారు కారణములు గ్రహింతురని ఆశించుచున్నాను. భారత సైనికుల స్థితిగతులను అభివృద్ధిపరుచుటకు సర్వదా ప్రయత్నింప గలనను వాగ్దానమును పురస్కరించుకొని కుంజ్రూగారు తీర్మానమును ఉపసంహరించుకొనవలెననికోరుచున్నాను.

తీర్మాన నిరాకరణము

వాగ్దానము సంతృప్తికరముగా నుండక పోవుటచే, తీర్మానమును ఉపసంహరించుకొన జాలను, అని పండిత కుంజ్రూగారు చెప్పిరి.

వోటుకుపెట్టగా తీర్మానము 24-10 వోట్లచే వీగిపోయెను.

1925 సం॥ ఇండియన్ సక్సెషన్ ఆక్టును సవరించుబిల్లు నాకజానిని సర్ జేమ్స్ దేవజాసుగారు ప్రతిపాదించిరి.

యుద్ధ నేరస్థులకు తానిచ్చుట

రూజ్‌వెల్టు ప్రకటనకు టర్కీ వ్యాతిరేకాభిప్రాయం

అంకారా, ఆగస్టు 3:—

యుద్ధ నేరస్థులను తమదేశంలో తాపు నిర్వహించవని టర్కీదేశస్థులు హెచ్చరించుచు రూజ్‌వెల్టుగారు గావించిన ప్రకటనను పరిశీలించి మిత్రరాజ్యాలు పంపిన తీర్పుపట్ల టర్కీ ప్రభుత్వం వారు ప్రత్యుత్తరమును తయారుచేసిరని తెలియుచున్నది. విదేశస్థులకు శరణయోగ్యమగు విషయమై అమెరికాలోనున్న అంతర్జాతీయ సంప్రదాయములకు ఈ సూచన విరుద్ధముగ నున్నదనియు, ఈ సూచన అంగీకరించుట చేటకీడ్పు స్వతంత్రరాజ్యపరిపాలన న్యాయత ఏర్పడునని యు ఈ ప్రత్యుత్తరములో తెలుపబడెనని అధికారవర్గముల వారి ద్వారా తెలియుచున్నది.

నేటిదినం టర్కీ విదేశాంగమంత్రి ఇట్టాపబులుకు ప్రయాణమైవెళ్లిరి. ఈ ప్రత్యుత్తరాన్ని పంపుటకు పూర్వము అధ్యక్షుని అనుమతిపొందుటకై వీరు ఇస్తాంబులుకు వెళ్లిరని ఊహింపబడుచున్నది.

యూక్రేనులో శత్రు విజృంభణం అంతరించినది

ఓరెలు ప్రక్కన్నేపనును రష్యనులు పట్టుకొనిరి

మాస్కో, ఆగస్టు 3:—

"ఓరెలు నగరముపై వత్తిడి తగ్గించు ఉద్దేశ్యముతో యూక్రేనులో డానెట్జు న్యూనదులవద్ద జర్మను లిటీవల ప్రారంభించిన యుద్ధము మాటుమణిగినది. వారికి కలిగిన విపరీత సైనికనష్టమే ఇందుకు కారణము" అని నేడు వెలువడిన సోవియటు ప్రకటనలో కలదు.

వారాషిలాగ్రాడుకు నైరృతిగాగల ఈ ప్రదేశములో రష్యనుసేన న్యూనదిని దాటి ఆ నదియొక్క పడమటి తీరమున ఒక స్థలమున పీఠము పెట్టుకొనెను. ఇందువల్ల దక్షిణమున టాగనరాగువరకు గల తమ స్థావరములవరుసకు అపాయమేర్పడునని తలచి జర్మనులు అట్టి దుస్థితి నివారించుటకై ఈ స్థలముపైచాలా పట్టుదలతో మరలనిన్నగూడ దాడిసాగించిరి కాని వారి కెట్టి ప్రయోజనము కలుగకపోగా విపరీతమగు నష్టము మాత్రము సంప్రాప్తమయ్యెను. ఆ నష్టమునకు జడిసి ఇప్పుడు దాడులు చాలించుకొనిరి. శత్రుబల మెంత ఎక్కువగానున్నను, ఇచ్చట ముందుకేగాని అడుగు వెనుకకు వేయని రష్యనులస్థయిర్యము ప్రశంసనీయము.

ఓరెలు ప్రదేశం

మాస్కోరంగ దక్షిణభాగమున గల ఓరెలునగరమునకు దక్షిణమునుండి వచ్చు రైలుమార్గమున నగరమునకు ముందు రైలుస్టేషను అగు సిన్ సోవియటులనేన ఆక్రమణముక్రిందకు వచ్చినదని, చాలా ముఖ్యాంశముగా సోవియటు ప్రకటన తెలుపుచున్నది. ఇది నగరమునకు 5 మైళ్ల దూరము మాత్రమే దక్షిణ నైరృతిదిశలో బలీయమైన రక్షణ శ్రేణిని రష్యనులు భేదింపగలిగిరని శత్రువు, రేడియోద్వారా చెప్పినవార్తలలో అంగీకరించెను.

ఓరెలుకు ఉత్తరమున రష్యనుల ఎత్తు

ఓరెలునగరమునకు ఉత్తరమున 25 మైళ్ల దూరమున నామెన్స్కియాలో స్థిరపడిన సోవియటు సేన అచ్చటినుండి పరాచారి నగరమునకు రాకుండ కొంచెము పడమరగా తిరిగి ఓరెలు-బ్రియాన్స్క్ రైలుమార్గమున చేరుకొనుజాడ కనుపించుచున్నది.

నగరమునకు వాయవ్యమున శత్రువు సాగించిన తిరుగుదాడు లన్నిటిని రష్యనులు మట్టింప గలిగిరి. ఈశాన్యమున డామినోసా జర్మనులు ఖాళీచేసిరి. నిన్న శత్రువు దగ్గరనుండి లాగికొన్న పట్టణములు పల్లెలు కలిపి ఏబదింటికి తక్కువ యుండవు. ఓరెలుకు చుట్టుప్రక్కలగల ఎత్తైన భూమిలో జర్మనులు జయించిన భాగములో సగభాగమును రష్యనులు తిరిగి జయించిరని రాయిటరు ప్రత్యేక విలేఖరి లెక్కచేసెను.

వాలాపరణము భాగంపడినది

వర్షము లాగిపోయి తెరిసి యిచ్చినది. అందువల్ల రష్యను శీఘ్రదేశమున అన్నిపైపులనుండి టాంకుసమూహములతో కాల్బలములతో విజృంభించుచున్నారు. ఓరెలుకు దక్షిణమున ఓకాట్రిబులిట్స్కీవద్దులలోయలు మీదుగానూ ఈ తరమున న్యూనగర్ నదిలోయ మీదుగానూ త్రోసికొనివచ్చు రష్యన్‌బలమును నివారించుటకు శత్రువుకు శక్యమగుట లేదు.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడురంగమున ఉంగా పట్టణ సమీపమున ఒకరేవై నొకరు పారుమునుండి ఫిరంగిగుండ్లు ప్రయోగించుకొనుట తప్పితే వేరే యుద్ధవార్త లేదియు లేవు. రష్యా మొత్తంమీద అచ్చగా ఆగస్టు 2 వ తేదీని 180 శత్రువిమానములు కూల్చబడినవి.

ఇటలీ రాజుగారి సలహా సంఘం

లండను, ఆగస్టు 4:—

ఇటలీ సార్వభౌములను ఎమాన్యుయల్ గారి అధ్యక్షతను, వారి సలహాసంఘము నిన్న సమావేశ మైనదని ఇటాలియను రేడియో ప్రకటించెను. ప్రధాని బడాగ్లియో గారును, రాకాదిధిపతి తాడియో గారును ఇతర ప్రభుత్వ సభ్యులును హాజరైరి.

బడాగ్లియో విధానముపట్ల ఇటాలియనుల అసంతృప్తి

రూజ్‌వెల్టు పరతులను గురించి జర్మనీ అసత్యప్రచారము

ఫ్రాన్సులో ఇటాలియనులపై గోరిల్లాల తిరుగుబాటు

లండను, ఆగస్టు 3:—

ఇటలీలోని రోమన్ కాతలిక్ ప్రముఖుల నోట, ఇటలీ ఒక క్రొత్త సంధిసూచనను ఒప్పుకొనవచ్చునను మాట వినబడుచున్నది. ఆ క్రొత్త సూచనప్రకారం ఉత్తర ఇటలీలో పోనదిలోయ యావత్తు జర్మనులకును దక్షిణ ఇటలీయావత్తు మిత్రమండలికిని ఇచ్చివేసెదరు. ఇటలీ మధ్యభాగము రోమన్ కాతలిక్ గురువగు పోపు ఆధిపత్యమున ఇటాలియనుల వశమందుండును. గ్రీసు మొదలగు బాల్కను దేశములపై దండెత్తుటకు దక్షిణ ఇటలీ స్వాధీనమునందుండిన చాలును గనుక మిత్రమండలి దానినిఆక్రమించుటతో తృప్తిపడవచ్చునని ఈ సంధిసూచన చేసిన వారి వాదము.

వికెర్‌హోలరు ద్వారా తాము తెలిపిన సంధిపరతులను ఏమాత్రము తగ్గించుకొనవీలులేదని మిత్రమండలివారు స్పష్టపరచుటవల్ల ఈసంధి సూచనను వారు నిరాకరించుదురను విషయంలో సందేహమక్కరలేదు.

మిత్రమండలి పరతులు-శత్రుప్రచారము

రూజ్‌వెల్టుగారు మిత్రమండలి తరఫున ఇటలీకి ఈ క్రిందివరతులు పెట్టెదరని జర్మను వార్తాసంఘము ప్రకటించెను. "(1) ఇటలీ కాల్బలములను నౌకాదళమును వెంటనే ప్రతిఘటనము చాలించవలెను. (2) జర్మనీతో సహకారము వెంటనే మానవలెను. (3) యుగోస్లేవియా గ్రీసు ఆల్బేనియాలనుండి ఇటాలీయనుసేనలను తొలగించవలెను. (4) తనకుగల యుద్ధసామగ్రి యావత్తు మిత్రమండలికి సమర్పించవలెను (5) యుద్ధం ముగిసేవరకు బ్రిటను అమెరికా రష్యాల సమష్టి సైనిక పరిపాలనక్రింద ఇటలీదేశ ముండును (6) మిత్రమండలిపై యుద్ధము బయలుదేరబడియుటకు బాధ్యులను ఇటాలియను ప్రముఖులను శిక్షించుటయు వలెను. (7) తనకు ఖైదీలుగా పట్టుపడిన మిత్రదేశముల సైనికులను అందరిని ఇటలీ విడుదల చేయవలెను.

ఈ పరతులనే ఇటాలియను రేడియో కూడ ప్రకటించెను. ముసోలీని ప్రభుత్వము తొలగినప్పటికిని మిత్రమండలి ఇటలీకి శాంతి శాంతత్వమును ప్రసాదించక ఇటలీని నిర్బంధించి యుద్ధంలో తనవైపున చేర్చుకొనుట కూహించుచున్నదని ఇటాలియను రేడియో ఆరోపణచేసెను.

రూజ్‌వెల్టుగారి రిట్టి సంధిపరతులను ఇటలీకి తెలిపి యుండలేదనియు జర్మనువార్తా సంఘమును ఇటాలియను రేడియోయును చేసిన పై ప్రకటనలు సత్యేతరములను నిరాధారములు అనియు రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

బడాగ్లియోపట్ల ఇటాలియనుల అసంతృప్తి

మిత్రమండలి పెట్టెడ పరతుల కొప్పుకొని రాజీచేసికొని వెంటనే యుద్ధము మానవందుకు బడాగ్లియోపట్ల ఇటలీ ప్రజలకు ప్రబలమైన అసంతృప్తి ఏర్పడినది. ఇకనైనను వెంటనే అట్లు చేయవలెనని బడాగ్లియోగారికి నచ్చజెప్పుటకై ప్రజాసమూహము లనేకస్థలములనుండి రోమునకు బయలుదేరుచున్నవి. ట్యూరిను మైలాను మొదలగు పెద్దనగరములలో, బడాగ్లియోగారును సార్వభౌములను ఎమాన్యుయల్‌గారును ఇద్దరును అధికారమునుండి తొలగిపోవలెనను ఆందోళన తీవ్రముగా నున్నది. అచ్చట ప్రజలు యుద్ధవిరామమును అంతగాంక్షగా వాంఛించుచున్నారు. మిత్రమండలి ఇటలీపై పడువరకు కొలహరణము జరుగుపక్షమున్నగానే ఒడంబడిక చేసికొనవలెనని వీరి తాత్పర్యం. పై అభిప్రాయములను వెల్లడించు కరపత్రములను పంచిపెట్టి వీరు విరివిగా ప్రచారం సాగించుచున్నారు.

మరల మిత్రమండలి వౌద్ధిక

ఆల్జియర్సు రేడియోద్వారా మిత్రమండలి మరల ఇటలీదేశమున ఇట్లు హెచ్చరిక గావించినది "బడాగ్లియోప్రభుత్వము ఇంకను మా సలహాలను పెడచెవిని పెట్టి కాలవిలంబము చేయుచున్నది. మీ దేశమునుండి జర్మనుసైనికులను వెళ్లగొట్టి మాతో గౌరవంగా సంధి కుదుర్చుకొనుట కింకను అవకాశ మున్నది. ఈ సదవకాశమును వెంటనే ఉపయోగించుకొననిచో, మీ దేశముపై మరల త్వరలోనే విమానదాడులు ప్రారంభింతుము."

ఫ్రాన్సులో ఇటాలియనులపై తిరుగుబాటు

ముసోలీని రాజీనామావల్ల ఇటలీలో మరల ఇటలీదేశమున ఇట్లు హెచ్చరిక గావించినది "బడాగ్లియోప్రభుత్వము ఇంకను మా సలహాలను పెడచెవిని పెట్టి కాలవిలంబము చేయుచున్నది. మీ దేశముపై మరల త్వరలోనే విమానదాడులు ప్రారంభింతుము."

(4 వ పేజి చూడుము)

సెక్యూరిటీ ఖైదీల విడుదల విషయము

భారత శాసనసభ

దక్షిణాఫ్రికా ప్రతీకారశాసనం

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

నేడు భారత ఎసెంబ్లీసభలో, డా॥ ఖరే గారి ప్రతీకార శాసనసవరణ బిల్లుయొక్క మూడవ రీడింగుపై సర్ యామిన్ ఖాన్ గారును, సర్దార్ శాంతసింగుగారును మాట్లాడుచు, ద. ఆఫ్రికా ఆఫీసర్లను భారతసైనికులపై అధికారము నెరపు పదవులయందు నియమింపరాదనియు, ఇదివరకే వారట్టి అధికారపదవులయందున్నచో మార్చివేయరాదనియు కోరిరి.

ద. ఆఫ్రికాకు సంబంధించిన విషయములలో ఇండియా ప్రభుత్వమువారు ఆత్మరక్షణముగా వించుకొను పద్ధతిమాని, దెబ్బకు దెబ్బకొట్టు సిద్ధాంతము నవలంబింపవలెననియు, ద. ఆఫ్రికా ప్రజలపై యింతకంటె కఠిన నియమములు విధించుబిల్లు అవసరమనియు, ఇట్టిబిల్లును త్వరలో ప్రతిపాదింపవలెననియు సర్ రాజాలీగారు చెప్పిరి.

డా॥ ఖరే ప్రత్యుత్తరము

డా॥ ఖరేగారు సర్దారు ప్రత్యుత్తరమొసంగుచు వైద్యుడనుటచే శస్త్రమునుపయోగించు విధానము తనకు తెలియుననియు, అవసరమైనప్పుడు శస్త్రమునుమరింత లోతుకు పోవిస్తరింపవలసి యుండుననియు, ఆదేశపు భారతదేశపుపట్ల అన్యాయముగ ప్రవర్తించు దేశములపట్ల తగు కఠినచర్య తీసికొనుటకు తాను వెనుదీయుడని చెప్పిరి.

బిల్లు ఆమోదింపబడెను.

రజాలీ సవరణ వీగిపోయెను

శాసనము నవరించి చేయబడు నిబంధనల నుల్లంఘించువారికి ఒక సం॥ము కారాగార నివాసము, వేలు రూపాయలు జరిమానా లేక రెండు విధింపవలెనని రెండవ రీడింగుపై చర్చ జరిగినప్పుడు సర్ రాజాలీగారు ఒక సవరణ ప్రతిపాదించిరి. ఈ సవరణ 41-32 వోట్లచే నిరాకరింపబడెను.

ఢిల్లీ విశ్వవిద్యాలయం శాసనసవరణ

ప్రొవైస్ గారి ప్రతిపాదన పై సభవారు ఢిల్లీ విశ్వవిద్యాలయ సవరణబిల్లు విషయమై చర్చ సారంభించిరి. సెలెక్టుకమిటీ నివేదిక సభవారియెదుట నున్నదనియు, బిల్లు మరలబిషయమై సెలెక్టు కమిటీవారికి చాలావరకు యేకీభావము కుదిరె ననియు ప్రైవస్ గారు చెప్పిరి. డిగ్రీ కోర్సు మూడు సంవత్సరముల కాలముండవలెననుట సెలెక్టు కమిటీవారి నిఘాంటులలో ముఖ్యమైనది.

బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపవలెనని మౌల్వీ అబ్దుల్ గనీగారు ప్రతిపాదించిరి. సర్ జయాఉద్దీన్, ఎస్. పి. ఘటర్జీగారులు అబ్దుల్ గనీగారి వాదమును బలపరిచిరి.

చర్చ ముగియకపూర్వమే సభ సమాప్తమయ్యెను.

ఫిషర్ వ్యాసాలపై ఆంక్ష

భారతశాసనసభలో హోంమెంబరు జవాబులు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

నేడు భారత ఎసెంబ్లీలో భూటాగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోంమెంబరు యిట్లు చెప్పెను:—

యుద్ధారంభమునుండియు, 1943 సం॥ జూన్ 1 తేదీకు 26 రూలుక్రింద డిటెయిన్ చేయబడినవారిసంఖ్య 17,766 ల వీరిలో ఆ తారీఖున 11,717 యింకను డిటెన్షనులో నుండిరి. ఈ కాలములో దేశరక్షణ నిబంధనల ననుసరించి 75,941 శిక్షింపబడిరి. వీరిలో 15,099 యింకను జైలుశాలలలో నున్నారు. పరిహార్దురాష్ట్రి సంఖ్యలు పై నుత్తరములలో చేరలేదు. ఆ రాష్ట్రసంఖ్యల తెలియు లేదు.

కొంతకాల మైపరతువాత ప్రతికేసును పునర్విచారించుటకు ఏర్పాట్లు లేవు. దేశభద్రతకు యుద్ధనిర్వహణకు ఎవరికి చెరసాలలో నుండు టత్యావశ్యకమో వారినిమాత్రమే చెరసాలలలో నుంచుపద్ధతిని కేంద్రప్రభుత్వమువారును, రాష్ట్రీయప్రభుత్వములవారును అవలంబించుచున్నారు. తదితరులను చెరసాలలో నుంచుటలేదు.

లూయిఫిషర్ వ్యాసాలు

లూయీ ఫిషర్ గారు ఏవిషయములలో ఏపందర్భములలో అసత్యములు వ్రాసిరో తెలుపవలసినదని నియోగిగారు కోరగా ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగునప్పుడు ఈ విషయం తెలుపవీలులేదని హోంమెంబరు చెప్పెను.

వ్యాసములలోని అసత్యములకు ప్రత్యుత్తర మొసంగు ప్రయత్నములు జరిగెనా అని నియోగిగారు రడుగగా ప్రశ్ననుండి ఈ విషయ ముత్పన్నముకాదని హోంమెంబరు చెప్పెను.

నామెను: వ్యాసములలో అసత్యము లేవో తెలుపుచు హోండిపార్టుమెంటువారు ప్రకటనచేయు టవసరమను విషయమున ప్రభుత్వమువా రాలోచించిరా?

హోంమెంబరు: ఎట్టిఖండన లవసరమో హోండిపార్టుమెంటువారు అప్పుడప్పుడు విచారింపవలసి యున్నది. ప్రచురింపబడుచున్నవిచారమున కంతటికిని ప్రత్యుత్తర మొసంగ వీలులేదు.

నవల్‌రాయ్: తన ప్రకటనలు అసత్యముగా నున్నవనియు, నందు సరిగా వ్రాయలేదనియు లూయీ ఫిషర్ గారికి తెలుపబడెనా? (నవ్వు)

హోంమెంబరు: నేర్చుకొను తత్త్వం ఫిషర్ గారికి లేదని తలపవచ్చును. (ఇంకా నవ్వు)

నియోగి: ఇందువిషయమై ప్రభుత్వమువారు గానించిన ఉద్దేశ్యపుటాలోచనగా ఫిషర్ గారి వ్యాసములకు విశేష ప్రాముఖ్యము కలిగినదనియు, ఆయన వ్రాసిన వ్యాసములు ప్రబలచాలా శ్రద్ధతో చదువుచున్నారనియు ప్రభుత్వమువారికి తెలియునా?

హోంమెంబరు: ఇది వారివారి అభిప్రాయములపట్టి నిర్ణయింపవలసిన విషయం.

ఇండియాకు అమెరికా వెంది

నియోగి: అగుపుకవులు పద్ధతిపై భారతదేశమునకు వెండి సంపవలెనని అమెరికా సం॥ రాష్ట్రములను ప్రార్థించు విషయమున ప్రభుత్వమువారు విచారించిరను వార్తలలో సత్యం కలదా?

అధ్యక్షులు సభ్యుడు: ఈ వార్తలు నిజము, కాదనుటను విషయమును ప్రస్తుతం తెలుపుట దేశమునకు క్షేమకరం కాదు.

యూక్రేనులో శత్రు విజృంభణం అంతరించినది

ఓరెలు ప్రక్కన్నేపనును రష్యనులు పట్టుకొనిరి

మాస్కో, ఆగస్టు 3:—

"ఓరెలు నగరముపై వత్తిడి తగ్గించు ఉద్దేశ్యముతో యూక్రేనులో డానెట్జు న్యూనదులవద్ద జర్మను లిటీవల ప్రారంభించిన యుద్ధము మాటుమణిగినది. వారికి కలిగిన విపరీత సైనికనష్టమే ఇందుకు కారణము" అని నేడు వెలువడిన సోవియటు ప్రకటనలో కలదు.

వారాషిలాగ్రాడుకు నైరృతిగాగల ఈ ప్రదేశములో రష్యనుసేన న్యూనదిని దాటి ఆ నదియొక్క పడమటి తీరమున ఒక స్థలమున పీఠము పెట్టుకొనెను. ఇందువల్ల దక్షిణమున టాగనరాగువరకు గల తమ స్థావరములవరుసకు అపాయమేర్పడునని తలచి జర్మనులు అట్టి దుస్థితి నివారించుటకై ఈ స్థలముపైచాలా పట్టుదలతో మరలనిన్నగూడ దాడిసాగించిరి కాని వారికెట్టి ప్రయోజనము కలుగకపోగా విపరీతమగు నష్టము మాత్రము సంప్రాప్తమయ్యెను. ఆ నష్టమునకు జడిసి ఇప్పుడు దాడులు చాలించుకొనిరి. శత్రుబల మెంత ఎక్కువగానున్నను, ఇచ్చట ముందుకేగాని అడుగు వెనుకకు వేయని రష్యనులస్థయిర్యము ప్రశంసనీయము.

ఓరెలు ప్రదేశం

మాస్కోరంగ దక్షిణభాగమున గల ఓరెలునగరమునకు దక్షిణమునుండి వచ్చు రైలుమార్గమున నగరమునకు ముందు రైలుస్టేషను అగు సిన్ సోవియటులనేన ఆక్రమణముక్రిందకు వచ్చినదని, చాలా ముఖ్యాంశముగా సోవియటు ప్రకటన తెలుపుచున్నది. ఇది నగరమునకు 5 మైళ్ల దూరము మాత్రమే దక్షిణ నైరృతిదిశలో బలీయమైన రక్షణ శ్రేణిని రష్యనులు భేదింపగలిగిరని శత్రువు, రేడియోద్వారా చెప్పినవార్తలలో అంగీకరించెను.

ఓరెలుకు ఉత్తరమున రష్యనుల ఎత్తు

ఓరెలునగరమునకు ఉత్తరమున 25 మైళ్ల దూరమున నామెన్స్కియాలో స్థిరపడిన సోవియటుసేన అచ్చటినుండి పరాచారి నగరమునకు రాకుండ కొంచెము పడమరగా తిరిగి ఓరెలు-బ్రియాన్స్క్ రైలుమార్గమున చేరుకొనుజాడ

ప్రకటన

ఇర్రవాడి ఫ్లోటిల్లా కంపెనీ లిమిటెడ్.

ఇదివరలో డల్లా డాక్ యార్డులోను, రంగూన్ పోండరీలోను పనిచేసిన మేస్త్రీలు, ఫిట్టర్లు, బాయిలర్ మేకర్లు, ప్లేటర్లు, రివెటర్లు తిరిగి మేము రంగూనులో పని ప్రారంభించినప్పుడు అక్కడ పనిలో ప్రవేశింపగోరువారు తమ పేరు, విలాసము లోగడ పర్వీను మొదలైన వివరాలను మాకు తెలియపర్చుకొనవలెను. ఈ భోగట్టాలు మేము రిజిస్టరు తయారుచేయగలుగుటకు మాత్రమే కావలసియున్నది. ఇర్రవాడి ఫ్లోటిల్లా కంపెనీ, లిమిటెడ్., పోస్టుబాక్సు నెం. 14, సిమ్లా.

నోటీసులు

మద్రాసు కార్పొరేషను

బ్రంతు వధశాలలవద్ద నున్న టిఫిన్ షెడ్డులలోని తొమ్మిదిషాపుల యొక్క అద్దెలు ది 17-10-1948 వ తేదీ లగాయతు 1949 సం॥ మార్చి 31 వ తేదీవరకు వసూలు చేసుకునే హక్కును ది 10-8-1948 సాయంత్రం గం. 3 లకు రిప్పన్ బిల్డింగులలో బహిరంగ యేలములో అమ్మబడును.

పాట్టా పొడదలచినవారు అమ్మకమున జరిపించు అధికారివద్ద రు. 100/- ధరావతు మొత్తమును చెల్లించవలెను. అమ్మకముయొక్క యితరవివరములు హెల్తాఫీసరు గారికి వ్రాసి తెలిసికోవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు, 31-7-1948. } సి. ఎస్. గోవిందపిళ్లై, అఫీషియేటింగు కమిషనరు

చిత్తూరుజిల్లా జడ్జికోర్టులో
O. P. No. 33 of 1948

పిటిషనరు:—G. S. H. వెంకటప్పనాయనిం వారు.

రెస్పాండెంటు:—P. పార్వతమ్మ వగైరాలు.

పై నెంబరులో బంగారి జమీందారు వంశమునకు చేరిన లేటు M. B. కుమారస్వామి నాయనిం వారి మైనరు కుమార్తెలు M. B. సావిత్రమ్మకు, M. B. లక్ష్మమ్మకున్ను, వారి సొత్తులకున్ను గార్డియను నియమించుటకు గాను మనవు వేయబడి యున్నదున సదరు మనవు 17-8-48 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణ లున్నవారు దాఖలు చేసుకోవచ్చును.

చిత్తూరు, 3-8-48. } కె. సి. వెంకటరాజు, మనవుదారు వకీలు.

కర్నూలు సబ్ జడ్జి కోర్టులో
O. S. 25/1943 M. P. 270/1943

వాది:—పాలూరు వెంకటసుబ్బయ్య సాకిన్ సోస్సం.

ప్రతివాదులు:—గంగవరం వెంకటరెడ్డివగైరా.

కర్నూలుజిల్లా కోయలకుంట్ల తాలూకాలోని వరంగ్రామంలో వుండిన లేటు పల్లె పెద్దిరెడ్డి, బాలరాజు వేములగ్రామంలో వుండిన లేటు గంగవరం రామలింగారెడ్డిపేర నిక్రయించిన విక్రయం యీ వాదియొక్క డిక్రిబాకినిన్ని లేటు పల్లె పెద్దిరెడ్డియొక్క ఇతర క్రెడిటార్ల బాకీలున్ను మించుటకై చేయబడినదిఅనిన్ని సదరు విక్రయం యీ వాదినిన్ని లేటు పల్లె పెద్దిరెడ్డియొక్క ఇతర క్రెడిటార్లను బాధించదని డిక్లేరు చేయుటకు యీనెంబరుదావాను తన తరపునను లేటు పల్లె పెద్దిరెడ్డియొక్క ఇతర క్రెడిటార్ల తరపునను దాఖలుచేసివున్నాడు. లేటు పల్లె పెద్దిరెడ్డియొక్క క్రెడిటార్లు ఎవరైన వుండినంటే యీదావాలో వాద్లుగా చేరుటకు ఇష్టపడువారు పైకోర్టువారి యెదుట 16-8-43 తేది హాజరుఅయి వాద్లుగా చేరవచ్చును.

ఆలూరు మధ్వాచార్లు, వాది అడ్వొకేటు.

టెండర్లు

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము కమిటీ, తిరుపతి

శ్రీతిరుపతి తిరుమలైకు మధ్య షుమారు 12 మైళ్లు పొడవుగల, దేవస్థానపు స్వంతఘాటురోడ్డు మీద 1943 అక్టోబరు 1-వ తేదీ లగాయతు గాని లేక సదరు రోడ్డు పూర్తియైన దరిమిలాను ప్రకటింపబడు తేదీ లగాయతు గాని "దేవస్థానం బస్ సర్వీసు"న సదుపుటకు, అనుభవము సామర్థ్యము గల మోటారు బస్ లేక బస్ సర్వీసు యజమానుల నుండి టి. టి. దేవస్థానం కమిటీ వారిచే, టెండర్లు కోరబడుచున్నవి. కాంట్రాక్టు యొక్క పూర్తి వివరాలకు తిరుపతి టి. టి. దేవస్థానం కమిటీ కమీషనరుగారికి వ్రాసి తెల్సుకొనవచ్చును. టెండర్లు 30-8-43 తేదీన సాయంత్రం గం. 5 లలోపుగా చేరుట్లు తిరుపతిలోని టి. టి. దేవస్థానము కమిటీ కమీషనరుగారికి పంపుకొనవలెను.

బి.వి. శ్రీహరిరావు నాయుడు, కమీషనరు, శ్రీ తిరుమలతిరుపతి దేవస్థానము కమిటీ, తిరుపతి. 26-7-48.

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ శు॥ చవితి 1948 నం॥ ఆగస్టు 5 గురువారం

శు॥ చ సా 4-16 ఉ ఫ రా 10-48 కర్కట: లేదు.

శు॥ పంచమి ఆగస్టు 6 శుక్రవారం

శు॥ పం సా 5-5 హస్త రా 12-5 కర్కట ఉ 7-37 ల 9-18 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ శు॥ తృతీయ బుధవారము

సైనికశాఖలో విచక్షణలు

విదేశరంగములయందు పని చేయుచున్న భారతీయసైనికుల యొక్కయు అధికారులయొక్కయు వేతనాదికముల గురించి, పండిత హృదయనాథ కుంజ్రూగారు, స్టేట్ కౌన్సిలునందు దెచ్చిన ప్రతిపాదన చిరకాలముగ భారతీయ సైనికులకు జరుగుచున్న అన్యాయమును కొంతవరకు తొలగించుటకు ప్రయత్నించుచున్నది. భారత ప్రభుత్వముక్రింద పనిచేయుచున్న బ్రిటిషు సైనికులును భారతీయ సైనికులును ఒకే విధమగు పనులను నిర్వహించుచున్నారు. ధైర్యసాహసములయందుగాని శౌర్యపరాక్రమములయందుగాని, భారతీయసైనికులును అధికారులును, బ్రిటిషు సైనికులకుగాని అధికారులకు గాని ఏ మాత్రము తీసిపోవువారుగారు. గత మహాసంగ్రామమునందును, నేటి మహాసంగ్రామమునందును గూడ భారతీయ సైన్యము లీ విషయమున సంగ్రామరంగములయందు ప్రత్యక్షముగ బుజువుచేసియున్నవి. బ్రిటిషు అధికారులును మిత్రరాజ్యములవారును గూడ ఈ విషయమున బహిరంగముగ అంగీకరించి యేయుండిరి.

ఐనను, బ్రిటిషు సిబ్బంది కొనగు వేతనములతో పోల్చిన యెడల భారతీయసైనికుల కొనగు వేతనము అత్యల్పము. ఆంగ్ల సైనికుని వేతనమును, అయిదు లేక నాల్గవ వంతు కంటె భారతీయ సైనికుని కెక్కువ వేతన మొసగుట లేదు; సామాన్య సైనికుల సందర్భమున గన్పించు నీ వ్యత్యాసమే, సైనికాధికార పదవులయందు గూడ గన్పించుచున్నది. ఒకే విధులు గల సమానాధికార పదవులయందు, భారతీయుడైనచో, తక్కువ వేతనము, ఆంగ్లేయుడైనచో ఎక్కువ వేతనము. ఇవి గాక, ఆంగ్లసైనికులకు అనేకపేర్లతో అసంఖ్యాకము లగు అల్లవెన్సులు గలవు. ఈ అల్లవెన్సులలో కొన్ని భారతీయులకు అసలు లేనే లేవు. కొన్ని రకముల అల్లవెన్సుల భారతీయులకు గూడ నొసగుచున్నను, బ్రిటిషు ఉద్యోగులకు హెచ్చు రేట్లు, భారతీయులకైనంతమాత్రమున తక్కువ రేట్లు ఈవిచక్షణ, సాధారణమగుఉద్యోగశాఖలలోనే యెట్టి వారికైనను అసంతృప్తిని కల్గించుట సహజము. ఇక సైనికవృత్తియందున్నవారి కిదిమరి తీవ్రవేదన కల్గించునో యూహించుకొనుట కష్టము గాదు.

కుంజ్రూగారి తీర్మానమున ఈ దేశమునందున్న సైనికుల ప్రస్తావ లేదు. ప్రస్తుతము విదేశములయందలి యుద్ధరంగములలో ప్రాణము లర్పించి పోరాడుచున్న భారతీయసైనికుల సందర్భమునను ఈ విచక్షణను తొలగించి ఆంగ్లేయులతో సరిసమాన మగు రేటుల నొసగవలెనని మాత్రమే కుంజ్రూగారి తీర్మానము నందు గోరిరి. సర్వసేనాధిపతిగారు భారత ప్రభుత్వము తరఫున, స్వల్ప మగు నీ సంస్కరణను అంగీకరించుటకు మారు, భారతసైనికుల యెడల సానుభూతి వాగ్దానములతో సరిపెట్టుట శోచనీయము. వారి సందర్భమున, వేతనాదికముల విషయమున ఇతరదేశీయులతో పోల్చుకొనుట సరిగాదనియు, దేశమునందలి ఆర్థికస్థితిని బట్టియు సివిలు ఉద్యోగులవేతనములబట్టియు, సైనిక వేతనములు నిర్ణయింపవలసి యుండు ననియు పల్కిరి. ఆ సిద్ధాంతమును కాదనువారుండరు. భారత ప్రభుత్వము సైనికశాఖయందలి పదవులకు వేతనముల నిర్ణయించుటయం దీసూత్రమును జ్ఞప్తియందుంచుకొనవలెనను విషయమునుగూడ నిజమే.

కాని కుంజ్రూగారి తీర్మానము కు విరుద్ధము గాదు. ఈసూత్రమునుసరించి భారత ప్రభుత్వమువారీపదవుల కెట్టివేతనముల నిర్ణయించినను, ఆంగ్ల-భారత విచక్షణలేకుండ సరిసమానముగ నొసగవలె నని మాత్రమే వారు గోరుచున్నారు. ఇట్లు కోరుటకు తగినంత కారణము లేదని తలంప రాదు. ఈ దేశమునం దున్నపుడు, భారతీయ సైనికులకును సైనికాధికారులకును కావలసిన దేశీయ మగు సరకులు సులభముగ లభింపవచ్చును. కాని విదేశములకు జనినపుడు అటుల లభింపవు. భారతీయ సైనికునికిని, ఆంగ్లసైనికునికి గూడ ఖర్చులు సమానముగనే హెచ్చుగ నుండును. కనుక ఉభయులును పరదేశములయం దుండుటచే ఆంగ్ల సైనికునికి వలెనే భారతీయసైనికునికి గూడ వివిధరకముల అల్లవెన్సులవసరము. భారతీయ సైనికుని సామాన్యవేతన మాంగ్ల సైనికుని వేతనము కంటె చాల తక్కువ. కనుక వీరుభయులలో ఆర్థికముగ భారతీయసైనికుని స్థితి హీనముగ నుండును. ఈ లోటును భర్తీచేయుటకు, కొన్ని సందర్భములలో భారతీయసైనికుని కెక్కువ అల్లవెన్సు నొసగినను తప్పగాదు. కనుక కుంజ్రూగారి తీర్మానము కౌన్సిలునందు నిరాకరింపబడినను, ప్రభుత్వమువారందలి సూచనలను పరిశీలించి అన్యాయ మగు నీవిచక్షణను తద్దుచేసి విదేశ యుద్ధరంగములయం దున్న భారత సైనికుల అసంతృప్తిని తొలగించుటకు వెంటనే చర్య దీసుకొనవలసి యున్నది.

నేటాలు భారతీయుల ఐక్యత

కేంద్రసంస్థ స్థాపింపనిర్ణయం

డర్బను, ఆగస్టు 4:—

దక్షిణాఫ్రికా నాటాలులోని భారతీయులలో కడచిన 14 సంవత్సరములనుండి విభేదము లేర్పడియుండెను. భారతీయులు రెండు ప్రత్యేకసంఘముల నేర్పరచుకొని వారిలో వారు తగవు లాడుకొనుట ఐకమత్యము లేక ఈ 14 సంవత్సరములు జరిపిరి.

ఈ రెండు సంఘములవారు ఇరువల ప్రత్యేక సమావేశములను జరిపి తమ సంఘములను రద్దుచేసి 1896 వ సంవత్సరమున గాంధి మహాత్ముడు స్థాపించిన నేటాలు ఇండియను కాంగ్రెసును పునరుద్ధరింప తీర్మానించిరి.

ఈ సమావేశములకు దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషనరు సర్ హసన్ సుహ్రావర్దీ గారు హాజరైరి. సర్ హసన్ సుహ్రావర్దీ గారు ఆ నిర్ణయమును ప్రకటించుచు నేటాలు భారతీయుల చరిత్రలో ఈ నిర్ణయము మిగుల ముఖ్యమైనదనియు, ఈ 14 సంవత్సరములు రెండు పక్షములవారికి ఏర్పడిన విభేదములవల్ల భారత సంఘానికి నష్టం కలిగినదనియు, ఇకమీద భారతీయుల ఐక్యతవల్ల అనుకూల ఫలితములు కలుగవచ్చుననియు వీరు తమ ప్రకటనలో నూచించిరి.

కాంగ్రెసునాయకులపై న్యాయవిచారణ

నేనలో చేరినవారి సంఖ్య వివరాలు

స్టేటుకౌన్సిలుసభలో ప్రశ్నోత్తరాలు

ఢిల్లీ, ఆగస్టు 3:—

గాంధిజీపై ఆరోపింపబడిన నేరములను నిర్బంధితులుగా ఉంచబడిన యితర కాంగ్రెసు నాయకుల విషయములోను ఇండియా కార్యదర్శి చెప్పిన ప్రకారంగా "న్యాయవిచారణ నాటకం" జరిపించుటకు మన్మెంటుకు సంకల్పం లేదా ?

పైప్రశ్నకు హోంసెక్రటరీ ఇట్లు బదులు చెప్పెను:—

గత మే 27 తేదీని ఇండియా కార్యదర్శి చెప్పిన దేమనగా, శ్వేతపత్రములో ఆరోపింప బడినట్లుగా చెప్పబడిన నేరములు తప్పుగా చెప్పబడెను. ఎవరి విషయంలో నైనను ఇండియా గవర్నమెంటువారు న్యాయశాసన ప్రకారంగా జరుపవలసిన చర్యను జరుపుటకు స్వతంత్రులై యుండవలెను.

అమ్మకంకాని బట్టలను ప్రభుత్వం తీసుకొంటారు

ఒక సభ్యుని ప్రశ్నకు ప్రత్యుత్తరంగా యం. యస్. ఎం. హైదరీగారు రిట్లు చెప్పిరి: అక్టోబరు మాసాంతమునకు అమ్మకము కాని బట్టలసరకు ఉన్నట్లయితే, అట్టి సరకును గవర్నమెంటువారు తీసుకొంటారు. విదేశాలబట్టల సరకులకుకూడా గవర్నమెంటు ఉత్తర్వు వర్తిస్తుంది కాబట్టి నిల్వబట్టల సరకును నూలు సరకును వర్తకులు అమ్మివేయుట విషయంలో గవర్నమెంటువారొసంగిన గడువును హెచ్చింపదలంచుకోలేదు.

జపానువారికి తోడ్పడిన భారతీయులు

ఢిల్లీ, ఆగస్టు 3:—

నేడు స్టేటుకౌన్సిలులో రాజా యశ్వంత రాజదత్తసింగుగారు అడిగిన ప్రశ్నకు హోంసెక్రటరీయగు కార్నసస్మిత్తుగారు రిట్లు చెప్పిరి:—

ఖండాంతర సీమలందున్న కొందరు భారతీయులు జపానువారికి తోడ్పడి యున్నారు. అట్టివారు బర్మాకు పంపబడియుండవచ్చును, కాని, ఆ రీతిగా తోడ్పడిన భారతీయులు చాలామంది ఉన్నారని చెప్పుటకు మాత్రము వీలులేదు.

జపానువారికి సర్వసామాన్యంగా ఖండాంతరభారతీయులు జపానువారు కోరినంత సహాయం చేస్తున్నారని భావించుటకు వీలులేదని మాకు లభించిన సమాచారవివరములవల్ల తెలియుచున్నది.

నేనలో చేరినవారి సంఖ్య

నేడు స్టేటు కౌన్సిలుసభలో పండిత కుంజ్రూగారడిగినప్రశ్నకు సమాధానంగా ఇండియా సర్వసేనాని ఆకిన్లెక్‌గారు రిట్లు చెప్పిరి.

యుద్ధారంభంనుంచి ఇంతవరకు ఇండియాలో 20 లక్షలమంది సైన్య సంబంధమైన సర్వీసులో చేరిరి.

వీరిలో 15-7-48 తేదీన లెక్కచూడగా ఒక్క భారతీయుడు ఉంటే 87 వంతున ఆంగ్లేయులు సైన్యంలో ఉన్నారు.

97 యూనిట్లలో ఇండియను ఆఫీసరుగ దళాధికారులుగా ఉన్నారు.

సైన్య ప్రధానకార్యాలయంలో మార్చిమాసంలో 36 మంది భారతీయులే ఉద్యోగులుగా పనిచేయుచుండిరి. ఇప్పుడు 45 మంది పనిచేయుచున్నారు. అర్హులైన భారతీయులు లభిస్తే యీవిధంగానే ఎక్కువగా అట్టి ఉద్యోగాలలో నియమింపబడుతూ ఉంటారు.

ముసోలినీ పతనం

అబిసీనియా చక్రవర్తి సంతోషం

లండను, ఆగస్టు 3:—

ముసోలినీ పదచ్యుతుడైనందుకు సంతోషం తెలుపుతూ అబిసీనియా చక్రవర్తి హైలా సెలాసీగారు రిట్లు న్యూస్ క్రానికలు పత్రికకు వ్రాసిరి. మానవశ్రేయము స్వాతంత్ర్యపాటుకలను నిర్లక్ష్యభావంతో చూచిన ముసోలినీకి విశేషముగా గురియైన ఇతియోపియా ప్రజలు ముసోలినీ అవమానంతో పదచ్యుతుడైనందుకు సంతోషపడుచున్నారు. ఆయనతో ఫాసిస్టువిధానంకూడా పూర్తిగా అంతరించిన తప్పమేలుండదు. ముసోలినీ ఉత్తరువు అనుసరించియే బడోగ్లియో నా ప్రజలమీద విషవాయువును ప్రయోగించెను. యుద్ధం సాగునని బడోగ్లియో యిప్పుడు ప్రకటించి యుండుటవల్ల ఆతడుయూడా తన మాజీ అధిపతి విధానముసే అవలంబిస్తున్నాడు. ఫాసిస్టు గుణాలు పూర్తిగా తొలగకుండా ముసోలినీ మాత్రం తొలగుటవల్ల స్వాతంత్ర్య ప్రియులకు యెక్కువ ప్రయోజనము ఉండదు.

నాయకులతో సంప్రతించాలి

పూనాలోని బ్రిటిషువారుల విజ్ఞాపన

పూనా, ఆగస్టు 3:—

పూనాలోని ఆంగ్లేయులను కొందరు ప్రముఖులు సమావేశమై ఒక ప్రకటనచేసిరి. ఈ ఆంగ్లేయప్రముఖులలో పాదిరీలు చాలామంది కలరు.

ఇటీవల కొందరు బ్రిటిషు మిషనరీలు (పాదిరీలు) పత్రికలలో చేసిన ప్రకటన చాలా బాధగానున్నదని యీ సభవారు ఆ ప్రకటనను ఆక్షేపించిరి.

జెయిల్లలో నున్న భారతీయ నాయకులతో జెయిల్లలో లేని భారతీయనాయకులు కలిసికొని మాట్లాడుటకు అవకాశమును కల్పించవలెననియు వీరి సంప్రదింపులవల్ల భారతీయనాయకులను సమాధాన పద్ధతికి రప్పించవలెననియు, ప్రజానురాగముగల కేంద్ర ప్రభుత్వవర్గమును ప్రతిష్ఠింపబడునట్లుగా చేయవలెనని ఈ ప్రకటనలో కోరబడెను.

ఈ ప్రకటనలో రెవరెండు జే. బి. ప్రింరోజుగారు, రెవరెండు లాస్‌గారు మున్నగు పూనావాసులగు ఆంగ్లేయులు సంతకములు చేసిరి.

ఎంతకాలం ఇలా సాగుతుంది?

రాజప్రతినిధి ప్రసంగంపై మాంచెస్టరుగార్డియన్ విమర్శ

మాంచెస్టరు, ఆగస్టు 3:—

భారతశాసనసభల ఎదుట లిన్‌లిత్‌గో ప్రభువుగా రొసగిన ఉపన్యాసంపై మాంచెస్టరు గార్డియనుపత్రిక ఈ క్రింది సంపాదకీయ వ్యాఖ్య ప్రకటించినది:—

లిన్‌లిత్‌గో ప్రభువుగారి ప్రసంగం రాజకీయ విషయాలలో ఒక అద్భుతమైన ప్రదర్శనమని చెప్పవచ్చును. గాంధిగారు తదితర కాంగ్రెసు నాయకులు కారాగృహాలలో నున్నారనియు, వారిని సందర్శించి మాట్లాడుట కెవ్వరికీ సౌకర్యము లిస్తబడుట లేదనియు, ఇతర నాయకులకు లేఖలు వ్రాయ గాంధిగారికి కూడ సౌకర్యము ఇవ్వబడుట లేదనను అంశములను పరించి ప్రస్తావించకుండ తన ఉద్యోగకాలంలో జరిగిన విషయాలనుగురించి సమీక్ష చేయడం ప్రభువుగారి చాతుర్యానికి నిదర్శనం.

కాని ఈలా ఎంతకాలంసాగునను ప్రశ్నకు సమాధానం చెప్పవలసి యున్నది. యుద్ధంలో ఉత్తరక్షుట్టన ప్రారంభమవుతున్నది. ఇప్పుడుకూడ మనం కాంగ్రెసు నాయకులను నిర్బంధము నందుంచుట సాధ్యమా? రాయబారములజరిపి భారత అభిప్రాయము పరిష్కరించు విషయమై రాజప్రతినిధి పలికిన పెద్దమాటలు నిష్ప్రయోజనమైనవి. వేలుగారు నూతనదృక్పథముతో ఈ సమస్య నెదుర్కొని ఈ అపజయమునుండి జయమును సాధింతురని విశ్వసించుచున్నాము.

జర్మనీలో బ్రిటిషు యుద్ధఖైదీలు

69 మంది కాల్చివేయబడిరి

వెస్టమినిస్టరు, ఆగస్టు 3:—

జర్మనీలో బ్రిటిషుయుద్ధఖైదీలు 69 మంది తుపాకితో కాల్చివేయబడిరని యుద్ధమంత్రి సర్ జేమ్స్ గ్రిగ్ గారు కామన్సుసభలో యీవారాన ప్రకటించిరి. సుకౌములనుండి తప్పించుకొనిపోవ యత్నించినపుడు కొందరు కాల్చివేయబడిరనియు అలా యత్నించుటతప్పు కార్యమని సామాన్యముగా ఎంచబడుటలేదనియు చెప్పిరి. కాని అనేకమంది అన్యాయముగనే చంపబడిరి. ఈ విషయమై బ్రిటిషు ప్రభుత్వం అధిక్షేపణ దలిపియున్నది. యుద్ధానంతరం యుద్ధ నేరస్థుల విచారణ జరిగేటప్పుడు యిట్టికేసులు ఉపకరించునే భావంతో అన్నిటి వివరాలను ప్రభుత్వము సేకరించి యుంచుచున్నదని కూడా తెలిపిరి.

ముండా విమానాశ్రయంలో అమెరికనుసేన

29 చిన్న జపానునావలు నాశనం చేయబడెను

నైరృతి పసిఫిక్కు, ఆగస్టు 4:—

ముండా విమానాశ్రయంలోని తూర్పు భాగంలోనికి అమెరికనుసేనలు తీవ్రంగా పోరాడి ప్రవేశించెను.

న్యూ బ్రిటను యీరాజ్యప్రాంతంలోను, న్యూగినివద్దను అమెరికను విమానదాడివల్ల 29 చిన్న జపానునావలు ధ్వంసంచేయబడెను.

స్పెషల్ కోర్టుల ఆర్డినెన్సు

ఖైదరలుకోర్టు తీర్పువై ప్రీవీకౌన్సిలులో అపీలు

కలకత్తా, ఆగస్టు 3:—

1942 రెండవ ఆర్డినెన్సులో కొన్నినిబంధనలు చెల్లవు. అని పెవక కలకత్తాహైకోర్టు స్పెషల్ బెంచివారు తీర్పుచెప్పారు. దీనిమీద బెంగాలుప్రభుత్వంవారు ఖైదరలుకోర్టులో అపీలు చేశారు. హైకోర్టువారి తీర్పును ఖైదరలుకోర్టువారు స్థిరపరిచారు. బెంగాలుప్రభుత్వంవా రిప్పుడు దీనిమీద లండనులో ప్రీవీకౌన్సిలులో అపీలుచేశారని తెలిసింది.

సదరన్ ఆర్మీ చీఫకు పత్రికలవారి విందు

చెన్నపురి, ఆగస్టు 4:—

సదరన్ ఆర్మీకమాండరు లెఫ్టెనెంటు జనరల్ సర్ నోయల్ బెర్స్‌ఫోర్డు పియర్సిగారికి అ. భా. వార్తాపత్రికల సంపాదకుల చెన్నరాష్ట్ర సంఘమువారు కస్తూరిభవనమునందు నిన్న విందుచేసిరి. శ్రీ కె. శ్రీనివాసన్ గారు పియర్సిగారు తరచు పత్రికాప్రతినిధులను కలుసుకొనుచూ ప్రజలకు ఉపయోగకరమైన మిలిటరీవివరములను తెలుపుచున్నందుకు ప్రశంసించిరి.

ప్రజల ఆహారసమస్యను పరిష్కరించుటకు మిలిటరీవా రెట్లు సహాయపడుచున్నారో జనరల్ పియర్సిగారు తెలిపిరి. ఈసారి మే, జూన్ మాసములలో వెయ్యిటన్నుల ఆహారపదార్థములను మిలిటరీ లారీలు చేరలేని రైల్వేలపై భారమును తగ్గించివవి. పూనా, నాశిక, అహమద్ నగర్ మున్నగు ప్రాంతముల బంగాళదుంపలు మెండుగాగల సస్యములను 4,000 ఎకరములలో స్వయముగ సైనికులు పండిమ కొనుచున్నారు. 9,000 ఎకరములకు త్వరలోనే ఇది హెచ్చింపబడును. గోజుకు కూరగాయల ఉత్పత్తి 70,000 పౌనులు. నెలకు 2,000 టన్నులు బంగాళదుంపలు పండింపబడుచున్నవి. నీలగిరులలో యుద్ధం ప్రారంభమునాటికి 14,000 ఎకరాలపై బంగాళదుంపలు పండింపబడుచుండెను ఇప్పుడు 21 వేల ఎకరాలవరకు హెచ్చింపబడెను.

ఆఫీసర్ల సెలెక్షను

లెఫ్టెనెంటు కర్నల్ ఎ. ఎం. రజాగారు బెంగుళూరు ఆఫీసర్సు సెలెక్షనబోర్డు డిప్యూటీ ప్రెసిడెంటు ఆర్మీ, నేవీ, ఏయిర్ ఫోర్సులకు ఆఫీసర్ల సెట్లు నియమించుచున్నారని వివరించిరి.

సెంట్రల్ ఇంటర్వ్యూబోర్డువారిచే ఇంటర్వ్యూలో వెనుక అభ్యర్థులు నిర్ణయించబడు చుండెడివారు ఆ పద్ధతి విఫలమైనందున ఇప్పుడు అభ్యర్థి తెలివితేటలు, నిర్దేశము పని మొదలగు విషయములు పరిశీలించి నియమించుచున్నారు వెనుక ఇండియన్‌లను యూరోపియన్‌లను సెలెక్టుచేయుటకు వేర్వేరుబోర్డు లుండెడివి ఇప్పుడు కర్నల్ విండెస్ గారికృషివల్ల ఏకబోర్డులు ఏర్పరుపబడెను. సెలెక్షనబోర్డు నందు ప్రస్తుతము ఒక్కడే ఇండియన్ ఆఫీసరుయున్నను వీరి ప్రాతినిధ్యము ఉండేశ్వయించబడెను. డిఫెన్సు కన్సల్టేటివ్ కమిటీవా రీవిషయమును చర్చించి సక్రమముగనే యున్నదని నిర్ణయించిరి.

రాకపోకలు

ది. బ. ఏ. లక్ష్మణస్వామి మొదల్యారుగారు ఇవాళఉదయం ఢిల్లీవెళ్లిరి.

రివ్యూబోర్డు సభ్యుడు జే. బి. ప్రౌన్ గారు నిన్నరాత్రి కోయంబత్తూరుకు, ప్రెసిడెన్సీ పోర్టుఆఫీసరు, డబ్ల్యూ. యస్. రఫుల్ గారు బెజవాడకు, రిజిస్ట్రేమను ఇన్‌స్పెక్టర్ జనరలు రావు బహదూర్ కృష్ణమూర్తిగారు విశాఖపట్నమునకు, పబ్లికు హెల్తుడైరెక్టరు డా॥ ఆర్. అదినేషన్ గారు పలాసాకు, సర్ జార్జిబోగ్ గారు ఉదకమండలమునకు వెళ్లిరి

బొబ్బిలిరాజా గారు ఇవాళ ఉదయం ఊటీనుండి మద్రాసు వచ్చారు.

ఎం. వి. తంబి ప్రెసిడెన్సీ పోస్టుమాస్టరు ఇవాళ ఉదయం బొంబాయి వెళ్లిరి.

వార్ సర్వీసెస్ ఎగ్జిబిషను

వార్ సర్వీసెస్ ఎగ్జిబిషన్ స్పెషల్ రైయిలులు రెండు బుధవారం ఉదయం మద్రాసు వచ్చాయి. ఈ సెలాఖరుదాకా ఇక్కడ ఉంటాయి. వింగ్ కమాండరు షాక్షీగారు, ప్రయిస్, మన్రో, పి. ఎల్. భండారీ (పబ్లిసిటి ఆఫీసరు) గార్లతో ప్రదర్శనానికి సన్నాహాలు చేస్తున్నారు. మనిరాసులో ప్రదర్శనానికి బిలెండు గ్రౌండ్సులో ప్రదర్శనానికి ఒక చిన్నపట్నంలా సన్నాహాలు చెస్తున్నారు.

సాగునీరు రెడ్‌హిల్సు నీరు నవ్వయి

ప్రస్తుత నిబంధనలను కొంత సడలించి రెడ్‌హిల్సు చెరువునుండి మాధవరం చెరువుకు అక్కడ సుమారు 4000 యకరాలతో సాగు అగుచున్న వరిపంటకుగాను నీరును సప్లయి చేయటానికి ప్రభుత్వంవారు ప్రత్యేకముగా ఉత్తరవు చేసియున్నారు. ఇట్టి సౌకర్యమును రైతులు మళ్లీ భవిష్యత్తులో ఒక హక్కుగా నెంచరాదని తెలుపబడెను.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 3:—

నేడు అందిన మొత్తములు

కైకరం క్షామనివారణ సంఘ అధ్యక్షుడు జిల్లా సీతయ్యగారి ద్వారా రు. 200-0-0

నాయుడుపేట క్షామనివారణ సంఘ అధ్యక్షుడు దేవతా చెంచురామయ్యగారిద్వారా 507-6-9

సామర్లకోట పౌరులు శ్రీ పెనుపోతుల సూర్యనారాయణగారి ద్వారా రు. 58-0-0

తణుకు పౌరులు డా॥ అయ్యగారి విశ్వేశ్వరరావుగారి ద్వారా 103-8-0

లోగడ వసూలైన మొత్తం రు. 2027-14-0

మొత్తం రు. 2896-12-9

బర్మాపూరులో భూకంపం

కటకు, ఆగస్టు 3:—

గత గురువారంనాడు (29-7-48) రాత్రి 11 గంటలకు బర్మాపూరులో భూకంపం కలిగింది గాని నష్టమేమిన్నీ కలగలేదని తెలిసింది.

సింధురాష్ట్రంలో భూకంపం

కరాచీ, ఆగస్టు 3:—

సింధురాష్ట్రంలో లార్కానా జిల్లాలో రాట్రోడేరా అనే పట్టణంలో మొన్న ఆదివారం యీ నెల మొదటితేదీ ఆదివారంనాడు సాయంకాలం 5½ గంటలకు భూకంపం కలిగింది. భూమిమూడుసారులు అదిరింది. ప్రజలందరును భయపడి యిళ్లలోనుంచి వీధులలోకి పారిపోయారుగాని దీనివల్ల నష్టమేమిన్నీ కలుగలేదు.

నేపిల్సుపై మిత్రవిమానదాడి

రోము, ఆగస్టు 3:—

ఇటాలియను ప్రభుత్వమిట్లు ప్రకటించెను: తీవ్రపోరాటం జరుగుచున్నటువంటి రంగములో దక్షిణభాగంలో మిత్రసేనలు శీఘ్రంగా విజృంభించుచున్నవి.

ఇటలీలోని నేపిల్సుమీద సమీపమున్నటు ప్రక్కప్రాంతాలమీద సిసిలీలోని అనేక ప్రాంతాలమీదను సార్డీనియా దీవిమీదను మిత్రవిమానాలు దాడిచేసి బాంబులు వేసెను.

స్టేటుకౌన్సిలు ఎన్నిక

మద్రాసు, ఆగస్టు 3:—

సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ కాశ్మీరుప్రధాని మిత్రుల కోర్కెపై స్టేటు కౌన్సిలుకు జరుగనున్న ఉపయోగ్నికు నిలబడెదనని తెలుపుచున్నారు.

వేలం నోటీసు

ఏలూరుతాలూకా ద్వారకా తిరుమల దేవస్థానం తాలూకు సుద్ద, జీనురు, తంగేడి చెక్క వగయిరా మామిడితోటలోని కాయల ఫలసాయమున్ను, శ్రీ వెంకటాచలస్వామివారికి యాత్రికులవలన కాబడు కొప్పుకత్తిరింపు వెంద్రుకలున్ను, 1-7-1948 లగాయతు 30-6-1944 ఆఖరు వరకు తీసరలు చేసుకొనే పద్ధతిని ద్వారకా తిరుమల వెంకటాచలస్వామివారి ఆఫీసువద్ద ది 12-8-48 సం॥రం తేదీని పగలు 10 గం. లగాయతు బహిరంగముగా వేలంపాటలు జరుగబడును. కావలసిన పాటదార్లు పాట సరతులు దేవస్థానం ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును.

'ధర్మకర్త' శ్రీ రాజా సురానేని పార్థసారథిరావు బహద్దూర్ జమీందారుగారు, బి. ఏ; ఎం. కామేశ్వరరావు, హెచ్. పి.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఈ రైల్వే నార్తువెస్టు లైనుమీద యర్రనుంట్ల (మినహా) నుండి రాయమాను (చేరి) వరకు బ్రాడ్‌గేజి పొడుగున మెయిన్ లైనెన్సపనులకు, చీఫ్ ఇంజనీరుగారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(2) మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ ఇంజనీరు ఆఫీసునందుఫారం ఒక టింటికి రూ. 16/- లు చెల్లించి తీసుకొని సదరు నిర్ణీతఫారములోనే టెండర్లు పంపుకోవలెను. కవరుపైన "సత్తి సబ్‌డివిజను మెయిన్ లైనెన్సు కాంట్రాక్టుకు టెండరు" అని వ్రాసి 15-9-48 తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా యీ ఆఫీసునకు చేరులాగున పంపుకోవలెను. నిర్ణీతఫారములో లేని యే టెండరుగాని విచారింపబడదు.

3. ఈ టెండరు ఒక సంవత్సరమువరకు మాత్రమే చెల్లును. టెండరుచేయబడిన రేట్లకు పైన చార్జీ చేయుటకు అనుమతి యివ్వబడదు.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

చీరాల

ఆగస్టు 1:— ఈ గ్రామ పంచాయతీ లోర్డు 1 వ వార్డుసభ్యుడు చనిపోయినందున ఏర్పడినఖాళీకి, శ్రీ. గాత్రం పాపయ్యగారు పోటీలేక ఎన్నుకోబడిరి.

కర్నూలు

ఆగస్టు 2:—కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘముయొక్క సాధారణ సమావేశములో రెవరెండు. డబ్ల్యు. డి. సటక్‌గారు అధ్యక్షులుగను, శ్రీ. కే. యస్. పశుపతిగారు ప్రధాన కార్యదర్శిగను, శ్రీ ఏ. వరదన్, జి. ఐ. అబ్రహాంగార్లను ఉపాధ్యక్షులుగను యెన్నుకొబడిరి.

కడప

ఆగస్టు 2:—మొన్నటిదినము మునిసిపల్ చేర్‌మెన్‌గారైన రా॥ సా॥ పి. శేషయ్య శ్రేష్ఠిగారి అగ్రక్షతక్రింద కూడిన మునిసిపల్ సమావేశములో బ్యాంచి సెకండరీ స్కూలును ప్రత్యేక మిడిల్ స్కూలుగా విభాగించి ఒక ఎల్. టి. ఉపాధ్యాయున్ని నియమించుటకు తీర్మానము అమోదింపబడెను.

హిందూపురము

ఆగస్టు 2:—నిన్నటి సాయంత్రము స్థానిక వెంకటరమణస్వామి దేవాలయమున శ్రీ ఆర్. సూర్యనారాయణ శెట్టిగారి అధ్యక్షతను, శ్రీ సత్యసాధన మందిర పక్షమున ప్రచురింపబడిన "జీవనజ్యోతి" అను గ్రంథాన్ని హిందూపురము పురపాలక సంఘాధ్యక్షుల తండ్రిగారగు శ్రీనివాసయ్యగారికి గౌరవపూర్వకముగ అంకితమొనర్పబడెను.

తిరుపతి

ఆగస్టు 1:— చిత్తూరుజిల్లా పాఠశాలల పోటీపందెములు ఈ సంవత్సరము నవంబర్ నెలలో తిరుపతిలో జరుగును. అందుకై యొక కమిటీ ఏర్పరచబడెను.

తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆంధ్ర సాహిత్య పరిషత్తు, సారస్వత అధ్యక్షులుగా తిరుపతి ప్రాచ్య విద్యాపరిషత్ డైరెక్టర్‌గారైన శ్రీ పి. వి. రామానుజస్వామి యం. ఏ. గారు ఎన్నుకోబడిరి.

వేరూరు

అమలాపురం, జూలై 31—

స్థానిక మాధ్యమిక పాఠశాలయందు గత 36 సంవత్సరములు ప్రధాన ఉపాధ్యాయులుగనుండి శ్రీ తాతా వెంకట్రామన్నగారు ఉద్యోగమునుండి విరమించుకొను సందర్భమున గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల పాలకవర్గం సభ్యులు నిన్న గొప్ప విడ్కోలుసభ జరిపిరి. శ్రీ వెంకటరామన్నగారిని ప్రశంసించుచు పలువురుపన్యసించిరి.

బందరు

ఆగస్టు 1:— స్వర్గీయులైన శ్రీ చిట్టా సుందరరామయ్యపంతులుగారి స్మారకసభ నిన్న సాయంకాలము ఆంధ్రఇన్‌స్యూరెన్స్ కంపెనీ బిల్డింగులలో శ్రీ కె. వి. రమణయ్య నాయుడుగారి అధ్యక్షతను జరిగెను.

సావధూతి తీర్మానమును సభవారు ఆమోదించిరి. శ్రీ సుందరరామయ్యగారి స్మారక చిహ్నమేర్పరచుటకు ఒక ఉపసంఘ మేర్పాటు చేయబడెను. ఈ ఉపసంఘమునకు శ్రీ మద్దూరి శేషాచలంగారిని కన్వీనరుగా నియమించిరి.

కర్నూలు

జూలై 30:— సర్వాయపాలెం గ్రామ సైకుసంఘ యెన్నికలు 26-7-43 వ తేదీన జరిగాయి.

శ్రీ కామేపల్లి వీరయ్యగారు అధ్యక్షులుగాను, శ్రీ మురుకొండ అంకమ్మగారు కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఈగ్రామంలోని మహిళలు శ్రీ కొల్లా వీరమ్మగారి అధ్యక్షతను నిన్న సమావేశమై మహిళాసంఘాన్ని స్థాపించిరి.

శ్రీమతి కామేపల్లి లక్ష్మీబాయమ్మ అధ్యక్షులుగను, చిల్లర మాణిక్యమ్మ కార్యదర్శిగను, కొల్లా వీరమ్మ జాయింటు కార్యదర్శిగాను యేకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

మదనపల్లి

ఆగస్టు 2:—మదనపల్లి అభ్యుదయ రచయితలు ఆదివారమునాడు శ్రీ కె. సుబ్బరామప్పగారి అధ్యక్షతను సమావేశై, మదనపల్లి అభ్యుదయ రచయితల సంఘమును నెలకొల్పిరి. శ్రీ యస్. శంకరశాస్త్రిగారిని అధ్యక్షునిగను, శ్రీ యస్. కృష్ణమూర్తిగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

మదనపల్లి కళాశాల హైస్కూలు ఉపాధ్యాయ సంఘమువారి వార్షిక సమావేశము ప్రొ. సి. యస్. త్రిలోకికర్‌గారి అధ్యక్షతను జరిగెను.

ఈ క్రిందివారు నూతన కార్యవర్గము తరపున ఎన్నుకొనబడిరి

యావజ్జీవ గౌరవసంఘాధ్యక్షుడు:—సి. యస్. త్రిలోకికర్‌గారు అధ్యక్షుడు:—బి. ఆర్. కుమార్‌గారు (ప్రిన్సిపాలు) ఉపాధ్యక్షుడు:— ఆర్. రామచంద్రరావుగారు (హెడ్‌మాష్టర్) కార్యదర్శి:—జి. వెంకటరమణరావుగారు.

హిందూపురములో రేషనింగు

కడపలో రేషనుచీట్లు పంచివెట్టబడుచున్నవి

(మా విలేఖరుల వద్దనుండి)

హిందూపురము, ఆగస్టు 2:—

మొన్నటిరోజు స్థానిక తాలూకాఫీసు భవనమున పెనుకొండ డివిజను సబ్‌కలెక్టరు శ్రీ ఎ. ఎస్. నాయక్, ఐ. సి. ఎస్. గారి అధ్యక్షత నొక సమావేశము జరిగెను. అందు ఈ మునిసిపాలిటీలో రేషనింగు ప్రవేశపెట్టు విషయమై చర్చింపబడెను పురములోని అధికార అనధికారులును, వర్తకులును సభలో హాజరై యుండిరి.

ఈ మునిసిపాలిటీలో ఈ నెల 15 వ తేదీనుండి రేషనింగు అమలు జరుపవలెననియు, పురములో బియ్యాన్ని ప్రజలకు విక్రయించను మూడు "డిపో"లను నెలకొల్పవలెననియు, పల్లెప్రజలకు ముఖ్యంగా ఆయా గ్రామాల్లో ఆహారవస్తువుల సరఫరా నిమిత్తమై "చౌకడిపో"లను నెలకొల్పవలెననియు తీర్మానించబడెను.

ఈ పురములో ఎవరెవరివద్ద యెంతెంత ఆహారపదార్థములు నిలువవున్నవో తనిఖీ చేయ ఒక కమిటీ ఏర్పాటుచేయబడెను. అట్టి నిలువ కలిగినవారికి రేషనుకార్డు లివ్వరు. ఈ పద్ధతి అధికారులకును, గౌరవమయిన కుటుంబములవారికిని ఏర్పరచడమయినది. బీదప్రజలకు యథాప్రకారముగా తాలూకాఫీసువద్ద బియ్యాన్ని విక్రయించెదరు.

కడపలో రేషనింగు

కడప, ఆగస్టు 2:—

ఈ పట్టణములో బియ్యము రేషనింగు చేయుటకై రేషనింగు కార్డులు ప్రజలకు పంచిపెట్టబడుచున్నవి.

రేషనింగువిషయమై రేషనింగు కమిటీ కార్యదర్శిగారైన బార్. అట్. లా. శ్రీ యస్. కృష్ణస్వామిగారు కడపజిల్లా కలెక్టరుగారికి ఒక మెమోరాండము పంపించియున్నారు.

అడ్వైజరువద్దకు కర్నూలు వర్తకుల రాయబారము

కర్నూలు, ఆగస్టు 2:—

మదరాసు గవర్నరుగారి సలహాదారు జగు సర్. హెచ్. హుడ్‌గారు మొన్నటి దినం బళ్లారికి వచ్చినప్పుడు కర్నూలు వర్తకుల సంఘమువారు అచ్చటికి వెళ్లి జిల్లాపరిస్థితులను ప్రభుత్వము యొక్క కర్తవ్యమును తెలుపుచు ఒక విజ్ఞప్తిని సమర్పించిరి.

కర్నూలుజిల్లాలో రెండు సంవత్సరములుగా వర్షములు లేనందువల్ల ప్రజలు తిండికి గుడ్డకు దూరమైనారనియు, కావలసినటువంటి తిండిలేనందువల్ల ప్రజలు లూటీలకు పూనుకొని రనియు, ప్రభుత్వమువారు 300 టన్నుల బియ్యమే యీజిల్లాకు యిచ్చినందువల్ల కావలసినదానికి యిది ఒకభాగము కూడ కాదనియు తెలిపిరి. జిల్లాపంట ఆలస్యమైంచి జనసంఖ్యనుకూడ ఆలోచించినట్లయితే 60:0 టన్నుల బియ్యమైనను కావలసియున్నదనియు, గతి జనాభా లెక్కల ప్రకారము జిల్లాలో 11,46,250 జనమున్నట్లు తేలినదనియు, 15 సంవత్సరములో పల నుండువారికి నెలకు 6 పళ్లు వంతున ధాన్యము కావలసియున్నప్పటికి వీరు నూటికి 40 వంతున తీసికొనిన మిగతవారికి నెలకు 12 పళ్లు వంతున లెక్క తీసుకోగా జిల్లాపై మొత్తముమీద సంవత్సరమునకు 1,92,000 టన్నుల ధాన్యము కావలసియున్నదనియు, తెలిపిరి. కర్నూలుజిల్లాలో 11,49,000 యెకరాల సాగుబడిభూమిలో 1,18,005 టన్నుల ధాన్యము పండుచున్నదనియు, కాబట్టి 1942-43 సంవత్సరములో బాగుగా యుండినను 73,995 టన్నుల ధాన్యము కొరత పడుననియు ప్రభుత్వమువారు వీటి నన్నిటిని ఆలోచించి యుద్ధమునకు ధనముతోను, మనుష్యులతోను సహాయము చేయుచున్న జిల్లాకు సహాయము చేయుదురని తమ విజ్ఞప్తిలో తెలుపుకొనిరి.

అడ్వైజరుగారు అన్నియు సావధానముగా విని కోటాను యెక్కువచేయుటకు మాట యిచ్చిరి.

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ స్థాయిసంఘము

గుంటూరు, ఆగస్టు 1:—

నేటిదినం గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశం శ్రీ శనక్కాయల అంకమ్మ నాయుడుగారి అధ్యక్షతన జరిగినది. కడచిన నెల 19 వ తేదీ రాత్రి జిల్లా మహాసభ విషయనిర్ణయ సభలో ఎట్టి నోటీసు లేక అధ్యక్షులు శ్రీ కోయూరు లక్ష్మీపతిరావుగారు ప్రధానకార్యదర్శి రాజీనామా అంగీకరించి కార్యవర్గము ఎన్నికలు జరుపుట క్రమవిరుద్ధమైన కార్యమగుటచే ఆ ఎన్నికలను రద్దుచేయుచు స్థాయిసంఘమువారొక తీర్మానము గావించిరి. మరల స్థాయిసంఘ సమావేశం జరుగువరకు అన్ని వ్యవహారాలు సాగింప శ్రీ అంకమ్మనాయుడుగారికి అధికారమివ్వబడెను.

మద్రాసు హైకోర్టు:

19 వ ఆర్డినెన్సు శాస్త్రీయమే

మద్రాసు హైకోర్టువారి తీర్పు

చెన్నపురి, ఆగస్టు 4:—

వైస్రాయి జారీచేసిన 19 వ ఆర్డినెన్సు శాస్త్రీయమేనని నిన్న షియాలీకేసులో ఉభయవాదములు వినిన అనంతరము మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లీచ్‌గారు తమ తరపునను న్యా॥ కింగ్, న్యా॥ లక్ష్మణరావుగారల తరపునను తీర్పు నిచ్చిరి. దీనితోబాటు షియాలీకేసులో చెయ్యబడిన శిక్షను రద్దు చెయ్యకలసిందిగ కోరుతూ దాఖలు చెయ్యబడిన దరఖాస్తు కొట్టివేసిరి. స్పెషల్ ఆర్డినెన్సుక్రింద వచ్చిన ఇతర దరఖాస్తులు కూడా ఇటులనే కొట్టివేయబడినట్లెంచు కొనవలెనని ప్రధాన న్యాయమూర్తి తెలుపుచూ, ఈ అన్ని కేసులలోను అప్పీళ్లు మామూలు క్రిమినల్ కేసుల విచారించు న్యాయమూర్తుల ఎదుట విచారణకు రాగలవని చెప్పిరి. తమ నిర్ణయమునకు కారణములను తరువాత తెలిపెద మనిరి.

శ్రీ వి. కే. తిరువేంకటాచారిగారు కులశేఖర పట్నం కేసు విచారణ ఆర్డినెన్సు క్రింద సక్రమముగాదనియు అందలి 12 గురు ముద్దాయిలలో ఉరిశిక్ష విధించబడిన ఇద్దరు ముద్దాయిల శిక్షను హైకోర్టువారు ఖాయపరచుటయో రద్దు చెయ్యుటయో జరుగవలె ననిరి.

వారు తెలిపిన విషయములు, వివరములు క్రిమినల్ పెంచివారు విచారించెదరనియూ, ఆర్డినెన్సు శాస్త్రీయమని మాత్రము తాము తెలిపియుంటి మనియు, ఇతర విషయముల తమ అభిప్రాయముల చెప్పి అవతలి పెంచివారి చేతులు కట్టివేయుట ఉచితము గాదనిరి.

3 వ తేదీ విచారణ

నేడు కోర్టువారు తిరిగి సమావేశమైనపుడు ఫెడరల్ కోర్టువారి తీర్పును శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రిగారు చదివి వినిపించుటకు ఇట్లుచెప్పిరి:—

భారతప్రభుత్వ చట్టము 292 సెక్షనుకు 19 వ ఆర్డినెన్సు మూడవ సెక్షను విరుద్ధము జ్యూరిస్‌డిక్షను లేనికోర్టుకు ఒక కేసును పంపుటవల్ల సదరుకేసు విచారణయు, నిర్ణయమునుగూడా అక్రమమే అగును.

ప్రధాన న్యాయమూర్తి:—ఈ కేసుల సందర్భమున జోక్యము కలుగజేసుకొనుటకు వైస్రాయికి అధికారము లేదనుట ఒక విషయము. కాని వైస్రాయికి అట్టి అధికారమున్నదని అంగీకరించుచున్నప్పుడు ఒక ప్రత్యేకకేసు సందర్భమున జోక్యము కలుగజేసుకొననూడదనుటకు అన్వయము ఎట్లు?

శ్రీ శాస్త్రి:—వైస్రాయికి ఇందు ఆర్డినెన్సుచేయు అధికారము అంగీకరించబడినదే. కాని అది సవ్యమైనరీతిని నెరవేర్చక వేరువిధమున చేసినపుడు ఉన్న అధికారము కు శుద్ధవ్యతిరేకముగ వర్తించిన ట్లగును. వైస్రాయి లెజిస్లేషనుగూర్చి ఫెడరల్ కోర్టునూ భారతదేశంలోని ఇతర కోర్టుల నూపరిశీలించు అధికారముకలిగియున్నాడు

ప్రధాన న్యాయమూర్తి:—19 వ ఆర్డినెన్సును జారీచేసినవిధమున ఆర్డినెన్సుచేయు అధికారము రాజప్రతినిధికి ఉన్నదా?

శ్రీ శాస్త్రి:—19 వ ఆర్డినెన్సు ఫెడరల్ కోర్టువారు చేసిన నిర్ణయమును తుడిచిపెట్టుచున్నది. రాష్ట్రప్రభుత్వముచే నియమితమైన ఏ అధికారికి గాని కేసును ట్రాన్సఫరుచేయు అధికారములేదని ఫెడరల్ కోర్టు తెలియుచున్నది.

ప్రధాన న్యాయమూర్తి:— భారతప్రభుత్వచట్టము ప్రకారము రాజప్రతినిధికి సర్వసహా క్రిమినల్ అధికారములు, ప్రాసీజరు సందర్భమున హక్కులు ఇవ్వబడినపుడు అతడు గావించిన 19 వ ఆర్డినెన్సు సక్రమము గాకపోవునా?

న్యా॥ కింగ్:—1942 సం॥పు ఆర్డినెన్సును ఒకదఫా రద్దుచేసి తిరిగి జారీచేసెననియూ న్యా॥ సేన్‌గారి అభిప్రాయము?

ప్రధాన న్యాయమూర్తి:—19 ఆర్డినెన్సు 8 వ సెక్షను రద్దుచేయబడిన 1942 సం॥పు రెండవ ఆర్డినెన్సు పునరుద్ధరించుచున్నదనియా?

శ్రీ శాస్త్రి:—1942 సం॥పు రెండవ ఆర్డినెన్సులోని 5, 10, 16 సెక్షన్ల క్రింద ఇచ్చిన శిక్షలను 19 వ ఆర్డినెన్సు సక్రమము చేయుచున్నది.

ప్రధాన న్యాయమూర్తి:—గవర్నరు జనరలుకు అట్లుచేయు అధికారము లేదని ఫెడరల్ కోర్టువారు చెప్పిరా?

శ్రీ శాస్త్రి:— వారు అవిషయమై చర్చించలేదు.

ప్రధాన న్యాయమూర్తి:—రాష్ట్రప్రభుత్వం ఏ అధికారికిగాని అధికారమును డెలిగేట్ చేయరాదని ఫెడరల్ కోర్టువారనిరిగాని అతనికి అధికారము లేదనలేదుగా.

శ్రీ శాస్త్రి:—క్రి. ప్రా. కోడ్లు 528, 529 సెక్షన్లను అత డింతవరకు రద్దుచెయ్యలేదు. అవి రద్దుచేయనంతవరకు కత డట్లు చెయ్యవీలులేదు. ప్రత్యక్షముగ ఒక చట్టము రీత్యా చెయ్యలేనిపనిని పరోక్షముగ ఇంకొక చట్టముద్వారా అతడు చెయ్యరాదు. అది వరకు అయుక్తముగ జరిపిన విచారణలను యుక్తముగ జరిపినట్లుగ 19-వ ఆర్డినెన్సు ఫలితి మగుచున్నది. అది అయుక్తము. అశాస్త్రీయము.

"డెలిగేషను"

తరువాత కోర్టువారి కోర్కెపై పాట్నా తీర్పును శాస్త్రిగారు చదివిరి. గవర్నరు జనరల్ చెనక సక్రమముగ జరుపలేనికార్యమును అనంతరము సక్రమమనుట సరికాదు. ఒక్క శిక్షించబడిన కేసులకే ఈ ఆర్డినెన్సు వర్తించునను టసమ్యము గాదు. శిక్షించబడిన తరువాత ఆచర్య క్రిమినల్ ప్రాసీజరుకోడ్డును మించిపోయినది.

ప్రధాన న్యాయమూర్తి:—ఈ ఆర్డినెన్సు ఒక విపరీతపరిస్థితి నెదుర్కొనుటకు జారీ చేయబడినది. అందువల్ల మనకు ప్రాసీజరుతో సంబంధమున్నదిగాని పాలసీతో మనకు సంబంధములేదు.

శ్రీ శాస్త్రి:— వైస్రాయి గావించిన "డెలిగేషను" అక్రమమని ఫెడరల్ కోర్టువారు చెప్పుచున్నారు ఆ డెలిగేషనుక్రింద జరిగినవిచారణ తీర్పు సక్రమమని వైస్రాయి ఆర్డినెన్సు చెప్పుట అశాస్త్రీయము అక్రమము అగును.

ప్రధానన్యాయమూర్తి:— న్యా॥ సేన్‌గారు చెప్పిన దానికన్న వేరేమైన మీరు చెప్పదలచిరా?

శ్రీ శాస్త్రి:— 19 వ ఆర్డినెన్సు అక్రమమనుటకు నేను ఇంతకన్న తెలిపెడిదిలేదు.

ప్రధానన్యాయమూర్తి:—రెండవ ఆర్డినెన్సుతో మనకు సంబంధము లేదు. కనుక దాని ప్రసక్తి అనవసరం.

శ్రీశాస్త్రి.—19 వ ఆర్డినెన్సు 3 వ సెక్షను 1942 సం॥పు రెండవ ఆర్డినెన్సులో జన్యమైయున్నది. కావున దాని ప్రసక్తి వచ్చియుంటిని.

ప్రధానన్యాయమూర్తి:—మీరు క్రొత్త పాయింటు ఏమైనా చెప్పెదరా?

శ్రీ శాస్త్రి:—అశాస్త్రీయమను విషయమునూట అట్లుండ, కలకత్తాహైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు తెలిపిన సెక్షనిర్మాణమువిషయమున న్యా॥ సేన్, న్యా॥ బ్రహ్మగారలు భిన్నాభిప్రాయములు తెలిపియుండిరి.

పులశేఖరపట్నం కేసులో ముద్దాయి తరపున శ్రీ వి. తిరువెంకటాచారిగారు వాదించుచూ జ్యూరీలేకుండా జరుపబడిన విచారణను, శిక్షనూ గూడా సక్రమము చేయుటకు ఆక్షేపణ తెలిపిరి.

వైస్రాయి దేశములో అత్యవసర పరిస్థితి ఏర్పడినదిబే ఆర్డినెన్సును జారీచేసెనని శ్రీ తిరువెంకటాచారిగారు అనగా ప్రధాన న్యాయమూర్తి వా రాప్రసక్తి తేరాదనిరి.

అడ్వొకేట్ జనరల్ వాదం

అడ్వొకేట్ జనరల్ సర్. అల్లాడి కృష్ణస్వామయ్యగారు ప్రభుత్వము తరపున వాదించుచు ఇటుల చెప్పిరి:—

వైస్రాయి ఆర్డినెన్సు చేసినవిషయము అతని అధికారమునకు మించినదని మాస్కేహితులు చెప్పరాదు. క్రిమినల్ ప్రాసీజరు అతనికి సంబంధించినదే. అందువల్ల అతని అధికారమునుగూర్చి ప్రశ్న రాజేరాదు. కెనడియన్ కాన్‌స్టిట్యూషను ఇండియన్ కాన్‌స్టిట్యూషనుక్రిందనూ కొన్ని అంశములు రాష్ట్రీయజాబితాలోనూ, కొన్ని కేంద్రశాసనసభ జాబితాలోను, కొన్ని సెంట్రల్ అసెంబ్లీ జాబితాలోనూ ఉన్నవి. ఒకవిషయము సందర్భమున శాసనసభ చట్టముచేసినపుడు దానిని సవరించు అధికారముగూడా శాసనసభకు లేకపోయినసందర్భమెచ్చటను లేదు. అటులనే శాసనసభాధికారములు కలిగిన వైస్రాయి తాను చేసిన ఆర్డినెన్సు క్రమము తప్పిన సవరించుకొనుటకు అధికారము కలిగియున్నాడు. అతడు దేశమునందు విపరీత పరిస్థితి ఏర్పడినదీ లేనిదీ నిర్ణయించుటకు సర్వాధికారి. స్పెషల్ కోర్టుల నిర్మించవచ్చును. జ్యూరిస్ డిక్షను ఏర్పరుపవచ్చును. అతడు అవలంబించిన ప్రాసీజరు తప్పనుట ఒకటి, దానిని అతడు సవరించలేదని తెలుపుట మరికొకటి, అతని అధికారమునకు మించిన దనుట ఇంకొకటి క్రిమినల్ ప్రాసీజరు కోడ్డును రద్దుచేయకయే స్పెషల్ కోర్టుల నిర్మించినందుకు ఫెడరల్ కోర్టువారా క్షేపణను తెలిపిరి. వారైననూ అతని అధికారమును ప్రశ్నించలేదు. ఆ విధానముగనే ఆక్షేపించిరి. ఒక విషయము శాసన సభాధికారమునకు మించినదైనపుడు భూమిపై ఏరీతియు లేని అధికారమునకు తేలేదు అతని అధికారమునందున్నపుడు, ఆచరణ విధానములో తప్పు వచ్చినపుడు శాసనసభవారివలెనే సవరించుకొనవచ్చును. అది అశాస్త్రీయమని కలకత్తా హైకోర్టువారు తరచు వుపయోగించిరి గాని అందుకు తీవ్రమైన ఆధారమును చూపలేకపోయిరని ఫెడరల్ కోర్టువారే చెప్పిరి.

ప్రధాన న్యాయమూర్తి:—ఈవిషయమై శాసనము చేయుటకు గవర్నరు జనరల్‌కు అధికారము కలదని ఫెడరల్ కోర్టువా రంగీకరించిరి.

అడ్వొకేట్ జనరల్—అవును వైస్రాయి స్పెషల్ కోర్టుల నిర్మాణము సక్రమముగనే చేసెను. కాని జ్యూరిస్ డిక్షను నిర్ణయము సక్రమముగ చెయ్యలేదని వా రాక్షేపించిరి. దానిని సవరించుటకు వైస్రాయి 19 వ ఆర్డినెన్సు జారీచేసెను.

ప్రధానన్యాయమూర్తి:—అత డవలంబించిన ప్రాసీజరు తప్పని వారి అభిప్రాయమా?

మదరాసు రేడియో

(5-8-1943 గురువారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉ. 7-30 స్వాగతం. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 ఏ. దేవరాజులునాయుడు (ఫిడేలు) మ. 1-0 ఏ. దేవరాజులునాయుడు (ఫిడేలు) 1-40 రికార్డులు. 2-5 మురళి. 2-10 ఎం. ఎస్. దేవసేన. 2-30 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 టి. చెల్లమ్మాళ్. 6-15 రికార్డులు. 7-0 తమిళప్రసంగం. 7-10 యం. యస్. దేవసేన. 7-45 అభినయం అంటే ఏది అవును, ఏది కాదు? డాక్టరు జి. వి. సుబ్బారావు తెలుగుప్రసంగం. 8-0 యస్. రాజం. 8-30 లయ చిత్రం 8-45 టి. చెల్లమ్మాళ్ 9-45 ప్రసంగం. 10-0 యస్. రాజం.

(48.73; మీ.) ఉ. 7-30 మదరాసు 1 లో వలె. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.)మ. 1-0 మదరాసు 1లో వలె. 2-0 రికార్డులు. 2-10 నుండి 3-30 మదరాసులో వలె. సా. 4-30 మదరాసు 1 లో వలె. 6-0 గాలవహరి. 6-30 మదరాసు 1 లో వలె. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 మదరాసు 1 లో వలె. 9-20 విరామం.

(48.78 మీ.) 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

శ్రీ॥ శ్రీ॥ భాగవతుల సూర్యనారాయణ అవధాన్లుగారు

కొల్లూరు, ఆగస్టు 2:—

ఈ రోజు వుదయం సుమారు పదిగంటలకు కొల్లూరు గ్రామకాపురస్థులైన శ్రీ భాగవతుల సూర్యనారాయణ అవధాన్లుగారు తమ 74 వ సంవత్సరమున కాలంచేశారు. వీరు నొప్ప వేదవిద్యాపారంగతులు.

అడ్వొకేట్ జనరల్:—వారిధోరణి ఆక్షేపకనుపడుచున్నది. స్పెషల్ కోర్టుల నిర్మించుటకు, క్రిమినల్ ప్రాసీజరుకోడ్డు నిర్మించుటకుగూడా అతనికి అధికారము గలదు. ఫలానికేసులు రావలెనని నిర్ణయించు అధికారము అతనికి ఉన్నది. అందువల్ల వెనక జరిగిన విచారణతప్పిన శిక్షలు క్రిమినల్ ప్రాసీజరుక్రిందనే జరిగినట్లు ఎంచవలెనని సవరించి చెప్పుటకు అతనికి అధికారమున్నది.

19 వ ఆర్డినెన్సు గవర్నరు జనరల్ అధికారమునకు మించలేదు. అది శాస్త్రీయమే, క్రమమే.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

కామాగ్నిరసాయనం

మూత్రములో పోయెడి శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. వీసా 1-కి రు 8/-పోస్టేజితో. వి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

ఉచిత సలహా:—

పండిత ఇ. ఎస్. గోవన్

నాడీపరీక్ష నిపుణులు

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

విజయనగరములో 2 రోజులు: ఆగస్టు 8, 9 తేదీలలో

మునిసిపల్ రాధారి బంగాళాయందు.

విశాఖపట్టణములో 1 రోజు: ఆగస్టు 10 తేదీన

టర్నర్స్ సత్రములో.

అనకాపల్లిలో 2 రోజులు: ఆగస్టు 11, 12 తేదీలలో

లోకల్‌ఫండ్ రెస్టు హౌస్‌లో.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,

ఎగ్మూరు, — మదరాసు.

రెక్రూట్‌మెంటు

1. రాయల్ యిండియన్ నేవీ. 2. ఇండియన్ ఆర్మీ.
3. ఇండియన్ ఎయిర్‌ఫోర్సు

లలో రెక్రూటుమెంటుకు అభ్యర్థులను పంపర్చించి, సెలెక్టుకొనుటకుగాను, బెంగుళూరు అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు యీ దినుక ప్రకటించిన పట్టణములను అయా తేదీలలో సందర్శించెదరు. ఉద్యోగములో ప్రవేశించిన తోడనే అభ్యర్థులకు మంచిజీతముతోపాటు భోజనము, దుస్తులు, ఉనికి ఉచితము. అభ్యర్థులు తమతమ విద్యా, తదితర యోగ్యతాపత్రములతో హాజరు కావలెను.

పట్టణములు	సందర్శించుస్థలము	తేదీలు
అనంతపురం	పి. డబ్లియు. డి. ఇన్‌స్పెక్షన్ బంగళా	ఆగస్టు 9
గుత్తి	,,	,, 10
బళ్లారి	ట్రూపెలర్సు బంగళా	,, 12
హోస్పేట	రెక్రూటింగ్ ఆఫీసు	,, 18
పెనుకొండ	ట్రూపెలర్సు బంగళా	,, 14

స్వయముగా హాజరుకాలేని అభ్యర్థులు ఉత్తరము ద్వారా దరఖాస్తుచేసికొనవచ్చును.

అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరు,
కార్డ్ వాలిస్ బారక్సు, బెంగుళూరు.



సూర్యుని దిక్కుగా....

ప్రతి ఉదయమూ భారతీయ విమానాశ్రయాలనుండి అనేక విమానాలు బయలుదేరి తూర్పుదిక్కుగా యెగిరిపోతవి. జపానువారి "ఉదయధానుడి" జంటా మనదేశంలో యెగురకుండా వుండగలందులకు మనవిమానదళాలు నిత్యమూ యెగురుతూన్నవి. ఈ విమానాల నిర్మాణమూ, ఈ వైమానికుల శిక్షణా ఒకనూరేటందుకుగాను వివిధ పదార్థాలు, విస్తారసంఖ్యలో వినియోగం కావాలి. ఈ పదార్థాలు, మనము నిత్యోపయోగంకొరకు బజారులో కొనేవే. కనుక మనము మన క్రయాలను యెంతగా తగ్గిస్తే అంత విరివిగా మన శ్రమకులైన యోధులకీ పదార్థాలు లభ్యమవుతవి. ఆ విధంగానే, మనము ఖర్చు యెంతగా తగ్గిస్తే అంత అధికంగా దేశానికి ఋణం యివ్వగలుగుతాము.

కనుక, ఒకవంక వైమానికులు మనలను పైనుంచి రాత్రింబగళ్లు రక్షిస్తూంటే, మరొకవంక మనము మనవంతు పని చేయాలి. మనమానందంకొరకుచేసే ఖర్చు తగ్గించుకొని, తద్వారా నిలువచేసినదబ్బు దేశానికి అప్పుపెడదాము.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లు
...లేక డిఫెన్స్‌లోన్స్

సర్టిఫికేట్లు మీ సమీపంలో ఉన్నపోస్టాఫీసులో దొరుకును. రూ. 10 ల మీద వడ్డీసంవత్సరాలలో రు. 3/9 లు లాభము.

తప్పు మలేమైనా కానేముందు — కొంచెం యోచించండి.

CPU. 26. TG.

ప్రకటన

నూరవ నెంబరు, జరీ అంచులు, రకరకాలు 3-6 అంగుళం వెడల్పు బోర్డర్లుగలవి. 5-9 గజాల పొడవుగల వీరలు గ్యారంటీ రంగులతో గజం రు 2/4/- మొదలు రు 4/-ల వరకు గలవు. డిటో సిల్కు, జరీబోర్డర్లు గజం రు 3/8/- మొదలు రు 6 వరకు గలవు. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు.

C. Lingi Chetty,
Cloth Merchant, Coimbatore

ఆస్పత్రులు, డిస్పెన్సరీలు, డాక్టర్లు, లేబొరేటరీలకు!
యుద్ధం వున్నా లేకపోయినా!!
మీకు కావలసిన వాటిని సప్లయిచేస్తాము!!!
మా బి. పి. డ్రగ్గులు, మందులు, పేటెంటులు వగైరాల, తగ్గింపు ధరల పట్టీకి, మా సర్జికల్, ఆస్పత్రి, మెడికల్, లేబరేటరీ, పరికరాల పూర్తి కొటేషన్లకు, వ్రాసుకోనుడు.
BOMBAY SURGICO MEDICAL AGENCY,
P. O. Box 61, BARODA.

తక్కువ ధరకు నాణ్యమైన సరకులను తయారుచేయు ముఖ్యమైన కంపెనీ. జాబులు యింగ్లీషులోనె వ్రాయవలెను.

నెరసిన వెంట్రుకలను పోగొట్టుకొనుడు
డి-నైట్ నూనె
మీ వెంట్రుకలు యే కారణంవల్ల నెరసినా పరవాలేదు, చర్మాని కెట్టి పోని కలుగకుండా, యథాప్రకారం నల్లగా మార్చుకొనవచ్చును. ఇది వెంట్రుకల రంగు గాదు. మూలికలనుండి శాస్త్రయుక్తముగా తయారు చేయబడిన సువాసన తలనూనె. మెదడుకు టానిక్కు. ఎండకు రక్షణవంటిది. వెల బుడ్డి 1-కి రూ. 3/- (పెద్ద సీసా) పోస్టేజి వేరు. రెండు సీసాలు రూ 5/- లు, పోస్టేజి ఉచితము. చిన్న సీసా రూ 2/- పోస్టేజి వేరు. ఈ సీసా కొను ప్రతివారికి, సీసా రూ 2/-ల ఖరీదుగల మా ప్రఖ్యాతమగు మ్యాజిక్ సెంటు ఉచితముగా యివ్వబడును. 6(2-80
EAST & WEST TRADING Co.,
P.B. No 282 (A. Pm.) Lahore.

రమనవిలాస్టిని
పిత్యమును గట్టిపరచి, ధారణశక్తిని వృద్ధిచేసి సంభోగములో తృప్తి నొందించి పనిచేయును. రూ. 1/- మనదామండికి ఛార్జీ, 184 బైనాబజారు, మద్రాసు.
ఆతిథులు:— కాకరపర్తి వెంకటేశ్వర్లు.
అనకాపల్లి:— పైడి సాంబయ్య, జాల్డివేల.
అనకాపల్లి:— కే. యం. బ్రదర్సు,
కాకినాడ: లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడు.

సర్వరోగాదిరసం
అజీర్ణహార శూలనములలో మొదట పేర్కొనదగినది. ఒక్కమాత్రతో జీర్ణముచేసి, మరల అకలియగునట్లుచేయును. చిరకాలము నుండియున్న అజీర్ణము, కడుపుఉబ్బరము, ప్రేగుల అరచుట, అపానవాతము, గుల్మము, కడుపులో బల్లలు, హరించును. సమస్త కూలములను ఖండించును. No. 8
నెలకు సరిపడు ఒక తులం రు. 4/-
చరకాశ్రమము, అగ్రహారం (5) గుంటూరు

ఆటో డిల్ బహార్
(రిజిస్టర్డు)
మనోహరమైన యీ సెంటునే యెప్పుడూ వాడండి

మీ చేతిరుమాలు మీద కొన్ని చుక్కలు వేసుకుంటేనల్లటి ఎండగంటల తర్వాత కూడా సువాసన స్వచ్ఛంగానే యుండును. చిన్న చిన్న సీసాలలో పట్టిన వివిధ రకముల పువ్వుల సారమిది.
పైరివాసన వుండదు. మనురంగా, సూక్ష్మగా నుండును. యిప్పుడే ఒక సీసా కొనండి. దాని పరిమళాన్ని మళ్లీ వదలేయకు. రు 0-2-0 బిళ్లలను పంపి శాంపిలును తెప్పించుకునవాడి చూడండి. వివిధ సైజులలో అమ్మబడును. No. D
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి, 2.

"లివరెక్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

బట్టలధరల కంట్రోలు

ప్రభుత్వపు స్కీము అమలు జరుపవలెను ప్రజలు పూనుకోవలెను

బెజవాడ, జూలై 31:—

ఆంధ్రరాష్ట్రవైతుసంఘ ప్రధానకార్యదర్శి నంబూరి ప్రసాదరావుగారు ఈ క్రింది ప్రకటనను గావిస్తున్నారు.

ప్రభుత్వం బట్టలకంట్రోలుస్కీమును ప్రకటించినదిమొదలు బట్టలమిల్లుల యజమానులూ, వ్యాపారస్థులూ దానిని భగ్నం చేయుటలని ప్రయత్నిస్తున్నారు. బట్టలకంట్రోలుబోర్డు పూర్తిగా పరిస్వాధీనమైందనే తెలియవలెను. బోర్డులోని 25 మంది సభ్యులలో ఒక్క యస్. యం. జోషీ (అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి) మినహా తక్కినవారందరూ మిల్లుయజమానులు. వ్యాపారస్థులును. కార్మికులకు ఈ ఒక్క స్థానమిస్వటానికికూడా ఈ మిల్లుయజమానులు వ్యతిరేకించారు. 40 కోట్లమంది కొనుగోలుదార్ల యోగక్షేమాలను గూర్చి చెప్పే ఒక్క ప్రతినిధి (జోషీ) మినహాయిస్తే) ఈ కంట్రోలుబోర్డులో లేడు. పైగా ఈ బోర్డుయొక్క ఉపసంఘములలో అతిప్రధానమైన ఉత్పత్తిధరల నిర్ణయసంఘములలో ఉన్నవారందరూ మిల్లుయజమానులే.

కార్మికులకు, చేనేతపారిశ్రామికులకు ప్రాతినిధ్యం లేదు

ప్రభుత్వ కంట్రోలు ఆర్డరులో కొన్ని లోపాలు వున్నాయి. ఉత్పత్తికి మూలాధారమైన కార్మికులకు 25 మంది బోర్డు సభ్యులలో ఒక్కటే ప్రాతినిధ్యం. బట్టల కొనుక్కొనే 40 కోట్లమంది ప్రజలకుగాని, చేనేతపారిశ్రామికులకుగాని ప్రాతినిధ్యమే లేదు. ఈ విధంగా కంట్రోలుబోర్డును యాంత్రు పెట్టబడినదాన్ని నుత్తికిచ్చుటచే వారి తంత్రములన్నీ ప్రభుత్వం తలయొగ్గవలసి వస్తున్నది. ఉపయోగపడు టోకుధరలను తగ్గడాన్ని అవకాశం తీసుకొని యునైటెడ్ కింగ్డమ్ మర్చెంట్ కార్పొరేషన్ విపరీతంగా సరుకులను కొని ఎగుమతి చేస్తోందనీ, అందువల్లనే బట్టలకరువు వ్యాపించిందనీ బట్టల పరిశ్రమదారులు తప్పంతా ప్రభుత్వంపైకి నెట్టేస్తున్నారు. దానిచాటున తమ తప్పును దాచుకున్నారు.

బట్టలమిల్లుయజమానులు వర్తకులు చేసే అక్రమాన్ని ప్రభుత్వం అలసత్వమునా ఉపేక్షించగలరు. మిల్లుకార్మికులూ, చేనేతగోలుదార్లూ ఏకమై ఈబట్టల కరువును నివారించాలి. ప్రభుత్వం తలపెట్టిన స్కీము అది ధైర్యంతో కొనసాగించవలసినది కాగా ఆందోళన చేయాలి. ఆందోళనలో ఈ క్రిందికోర్కెలను కోరాలి

(1) ధరలకంట్రోలు, ఉత్పత్తి, సంఘాలలో యజమానులేవుండాలన్న ఆర్డినెన్సును కొలగించాలి.

(2) కార్మికులకూ, కొనుగోలుదార్లకూ, చేనేతపారిశ్రామికులకూ బోర్డులో మిల్లుయజమానులతోబాటు సమానప్రాతినిధ్య మివ్వాలి. బోర్డును పునర్నిర్మించాలి.

(3) ధరలను వెంటనే తగ్గిస్తూ, దేశమంతా ప్రజలసహకారంతో బట్టల రేషనింగు ప్రవేశపెట్టాలి.

(4) ప్రస్తుతపు స్టాకులను అమ్ముటకు కాలవ్యవధిని హెచ్చించకూడదు. వ్యవధి ముగిసినమీదట మిగిలిన స్టాకులను ప్రభుత్వానికి స్వాధీనపర్చుకోవాలి.

ఈ కోర్కెలను బలపరుస్తూ గ్రామాన్నిటిలో సభలు జరిపి తీర్మానాలద్వారా ప్రభుత్వానికి తెలియబర్చాలి. కంట్రోలున్న సరుకులు ఉల్లంఘించకుండా తగిన కట్టడాలు ప్రజలు చేసుకోవాలి. స్టాండర్డ్సుక్లాత్ చవుకబట్టలను కో ఆపరేటివు స్టోర్సు ఉన్నచోట్ల వారి ద్వారాగాని, లేని చోట్ల ప్రజాసంస్థల తనిఖీకి లోబడు వర్తకులద్వారా గాని లైసెన్సులుపొంది అమ్మునటకు ప్రజాసంఘాలు కృషిచేయాలి. బ్లాక్కెటుకు వచ్చిన స్టాండర్డ్సుక్లాత్ అంతా తిరిగి దాచివేయబడకుండా అమ్మబడునట్లు ప్రజలు జాగ్రత్తతీసుకోవాలి. ఈ కోర్కెలు నెరవేరాలి. అంటే పల్లెగ్రామాలలోనూ, పట్టణాలలోనూ ఆహారకమిటీలను ఏర్పర్చి ఆహారసమస్యతోబాటు బట్టలకరువును కూడా పరిష్కరించుటకు పూనుకోవలెను.

ఆల్ ఇండియా విద్వత్సమ్మేళన పరీక్షలు

గుత్తి, ఆగస్టు 2:—

పై సంస్థ ఆయుర్వేద పరీక్షలు ప్రతినెల 28, 29, 30 తేదీలయందు గుత్తిలోనూ, రాజమండ్రిలోనూ జరుగుచున్నవి. పరీక్షలకు రాగోరు వైద్యసోదరులందరు తమ ధరఖాస్తులను ప్రతినెల 25 వ తేదీలోపుగా తమ అడ్రస్సుకు పంపుకొనవలయు నని గుత్తి నుండి డాక్టరు ఎం. సూర్యనారాయణ, పరీక్షల హెడ్ నూపలెం లెండెంటుగారు, వ్రాయుచున్నారు.

తాడేపల్లిగూడెంలో కలరా

తాడేపల్లిగూడెం, ఆగస్టు 2:—

యీ గ్రామములో యీ మధ్య సుమారు 5 లేక 6 గురు కలరావల్ల మృతినొందిన సేనలవారు తమ శ్రద్ధతీసుకొనుచున్నారు.

రాయలసీమ క్షామనిధి

మద్రాసు కార్పొరేషనువారి వేయిరూపాయల విరాళం

మద్రాసు, ఆగస్టు 4:—

నిన్నటిదినం సాయంకాలం రిప్పనభవనములో జరిగిన మద్రాసు కార్పొరేషను సమావేశంలో రాయలసీమలోని క్షామబాధితులపట్ల సానుభూతి తెలుపుచు ఆంధ్రమహాసభ అధ్యక్షులు విజయనగరం మహారాజ సుమారుగారు ప్రారంభించిన రాయలసీమ క్షామనివారణనిధికి వెయ్యిరూపాయల విరాళము కొనగ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడెను. ఈ తీర్మానమును శ్రీ కె. వెంకటస్వామినాయుడుగారు రుపొందించిరి.

రాయలసీమ దినోత్సవాలు

క్షామనిధికి వసూళ్లు

ఆంధ్రమహాసభ అధ్యక్షులు సర్ విజయరాగారు గావించిన విజ్ఞప్తిని అనుసరించి ఆంధ్రదేశంలో పెక్కునగరాలలో ఆగస్టు 1 వ తేదిన రాయలసీమ దినోత్సవాలు జరిగినట్లు మా విలేఖరులు వార్తలు పంపుచున్నారు.

గుంటూరులో శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షతను పౌరసభ జరిగెను. గుంగభద్ర ప్రాజెక్టు ప్రారంభించి గాని ఈ జిల్లాలలో క్షామము అంతమొందదని సభ తీర్మానించెను. ఈ విధంగా తీర్మానములు సూచించిరి. జిల్లాలో మిగిలిన 10 వేల రూపాయలు గుంటూరు నగరంలో దాదాపు 4 వేలు వసూలైనట్లు సభలో తెలుపబడెను.

కాకినాడలో శ్రీ లక్కరాజు సుబ్బారావుగారి అధ్యక్షతను పౌరసభ జరిగెను. నగరంలోని విద్యార్థులు రూ 85/- అదనంగా వసూలు చేసిరి.

రాజమహేంద్రవరంలో శ్రీ ఆరవ అదినారాయణ మూర్తిగారి అధ్యక్షతను పౌరసభ జరిగెను. ఇందులో విరాళాలైన 2500 రూపాయలు కాక మిగిలిన రూ 300/-లు వసూలు చేయబడెను.

మదనపల్లిలో జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ టి. యస్. రామకృష్ణా రెడ్డిగారి అధ్యక్షతను సభజరిగెను. రూ 136-10-0 వసూలు చేయబడెను.

బళ్లారిలో శ్రీ భీమప్ప చౌదరిగారి అధ్యక్షతను సభజరిగెను. రూ 136-10-0 వసూలు చేయబడెను.

కర్నూలులో కమ్యూనిస్టు పార్టీవారు వెంటనే తిరిగి సుమారు నూరురూపాయలు వసూలు చేసిరి.

వంగ్యాలలో డా. కైపా సుబ్రహ్మణ్యశర్మగారి అధ్యక్షతను సభజరిగెను. శ్రీ సిద్ధి సుబ్బారాయుడు పెట్టిగాన 116 రూపాయలు విరాళమిచ్చిరి.

రు. గోదావరిజిల్లా [illegible] 100 రూపాయలు రోకళ్లపాడు 492 రూపాయలు 270 రూపాయలు విలువగల బట్టలు వసూలు చేసిరి.

చిరువాసు పల్లెలో 58-2-0 రూపాయలు సామర్లకోటలో 58 రూపాయలు పెనమలూరులో 60 రూపాయలు రోకళ్లు 206 శీర్ల బియ్యము విజయకొండలో 4-13-0 రూపాయలు వల్లూరిపల్లి అగ్రహారంలో 26 రూపాయలు మడకశిరలో 51 రూపాయలు కడపలో 50 రూపాయలు ఆగస్టు 1 వ తేదీన జరిగిన సభలలో వసూలైనట్లు వార్తలు వచ్చినవి.

ఇటాలియనుల అసంతృప్తి

(1-వ పేజి తరువాయి)

సైనికులు తిరుగబాటు గావించుచున్నారు. ఈ సరోవరప్రాంతమున నోబుల్ దగ్గర కొండలలో దాగియుండి దొంగదెబ్బ తీర్చుటపై లంఘించుటకు తిరిగివేసియున్న ఫెంచివారిల్లా సైనికులు ఇటాలియను సైనిక శిబిరముపై బలీ యుద్ధసామగ్రి యాత్తుకొనుకొనిరి. సైనికాధికారిని చంపిరి. పోలీసుల్లోనిద్దరు ఇట్టి పోరాటము కొనసాగుచున్నది.

ఇటలీలో గందరగోళం

ట్యూరిను మైలానుజైళ్లలో అల్లర్లు ప్రబలినవి. విమానదాడులు జరుగునను భయమువల్ల ప్రతిదినం ప్రజలు పెద్దనగరమును వదలి పెడలిపోవుచున్నారు. రోజుకొక అరగంట మాత్రమే కార్మికులు ప్రభుత్వపట్ల అసమ్మతి తెలుపుటకై సమ్మెలు సాగించుచున్నారు. ప్రభుత్వమును విమర్శింపగూడదని ట్యూరిను లోని మతగురువు చేసిన ప్రచార ప్రబోధములు ప్రజల కేమాత్రమును రుచించుటలేదు.

కార్సికాలో ఇటాలియ సేనానినిరాశ

"మా ఆక్రమణమునందున్న కార్సికాదీవి దేశీయులా మిత్రసేనల రాకకొరకు ఎదురుచూచుచున్నారు. మా సేనలా పోరాటమునకు యిష్టపడుటలేదు" అని అచ్చటి ఇటాలియను సేనాని వగర్చుచు చెప్పెను. కార్సికాలోని ఇటాలియను సేనలు ఇటలీకి చెందుటకును నిరాకరించెను. మిత్రబలములు ఆక్రమించుకొనియున్న ఈ దీవిని సులభంగా ఆక్రమించుకొనవచ్చును.

హాంబర్గుపై మరల దారుణమైన దాడి

32 విమానాలు తిరిగి రాలేదు

లండను, ఆగస్టు 3:—

విమానమంత్రిత్వశాఖ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

ఆర్. ఏ. యఫ్. విమానాలు అనేకముగా నిన్నరాత్రి హాంబర్గుపై అతిదారుణముగా దాడి జరిపెను. పశ్చిమోత్తరజర్మనీలో యితరలక్ష్యములకూడా బాంబుచేయబడెను. కొప్పు ప్రేలుడు బాంబులు చిచ్చుబాంబులు అనేకటన్నులు కురిపింపబడెను కాని మేఘాలు క్రమ్ముకొని యుండినందున పూర్తిఫలితాలు కానరాలేదు.

ఇతరబాంబర్లు రూరులో లక్ష్యాలపై దెబ్బతీసెను. పోరాట విమానాలు హాలెండు పశ్చిమోత్తర జర్మనీలపై దాడిజరిపెను. ట్టి, కట్సు హేవెనులలో శత్రువిమానాశ్రయాలు యీ విమానాల దాడులకు గురి అయ్యెను. కోస్తారక్షణ విమానాలు నార్వే కోస్తావద్ద ఒకశత్రు సప్లయి నావను టార్పెడో చేసెను. 30 బాంబులవిమానాలు 2 పోరాట విమానాలు కన్పించలేదు.

జర్మను ఇటాలియను లక్ష్యాలమీద మిత్రవిమానాలు జూలైలో రికార్డు టన్నుల బాంబులు మొత్తంమీద 16 వేల టన్నుల బాంబులు పడజేసెను. జూనులో 15 వేల టన్నులు వేయబడెను. జూలైలో పడజేసినవాటిలో ఎక్కువభాగం జర్మనీమీద పడెను.

గ్రీసు పశ్చిమకోస్తాలో శత్రువాహనాలపై జరిగిన దాడుల ఫలితముగా ఒక శత్రువాహనము మునుగుచుండెను. మరొకటి మండుచుండెను.

తింటున్నవారి విస్తళ్లు తీసుకపోతున్నారు

బారిసాలులో దారుణకరువు

బారిసాలు, ఆగస్టు 3:—

బారిసాలుజిల్లాలో మహాదారుణమైన కరువుపట్టింది. ఈ జిల్లాలోనున్న తాలూకాలలోను కూడా ప్రజలు తిండిలేక మాడిపోతున్నారు. బిచ్చగాండ్రసంఖ్య చాలా పెరిగిపోయింది. ఈ యుష్టివాళ్లు సామాన్య పంపాయల యిళ్ల వద్దకు వచ్చి గోలపెడుతున్నారు సామాన్య పంపాయలు యిళ్లకు ద్వారము మూసి కొంతవరకైన తొలగిండజాలకుండావున్నారు. కొన్ని తావులలో ఇళ్లలో మనుష్యులు భోజనాలు చేసున్నప్పుడు కొందరు యిళ్లలో దూరబడి తింటూవున్నవారి ముందున్న విస్తళ్లను వాటిలోవున్న పదార్థాలతోకూడా బలవంతంగా తీసుకొని పోతున్నారనికూడా వార్తలు వస్తున్నాయి.

బ్రిటిషు ప్రాచ్యరాజ్య సప్లయి కమిషనుకు ఖర్చు

ఢిల్లీ, ఆగస్టు 2:—

బ్రిటిషు ప్రాచ్యరాజ్యమండలి సప్లయి 31-3-48 వ తేదీ నాటికి 5, 61, 065 రూపాయలు ఖర్చుఅయినదని నేడు స్టేటుకౌన్సిలులో రాజా యువరాజా దత్తాసింగుగారి ప్రశ్నకు సమాధానంగా పైనికశాఖా కార్యదర్శియగు బిగ్వన్‌గారు చెప్పిరి.

బెజవాడ

ఆగస్టు 2:—ఢిల్లీలోని భారతబ్యాంకు లిమిటెడ్‌వారి బ్రాంచికి బెజవాడలో ఈ రోజుప్రదమం ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి గారిచే ప్రారంభోత్సవము జరుపబడెను. వచ్చిన ప్రముఖులకు బ్యాంకువారు పండ్లు, తాంబూలములను ఇచ్చి సత్కరించిరి.

(స్వ. వి.)

గుడివాడ మునిసిపలు ఛేర్మెను ఎన్నిక

గుడివాడ, జూలయి 31:—

మొన్నటిదినం జరిగిన స్థానిక మున్సిపల్ కౌన్సిలు ప్రత్యేక మీటింగులో, [illegible] చైర్మెను శ్రీ తుమ్మల సీతారామచౌదరిగారు తమపదవికి రాజీనామా నొసంబచే చేర్చబడిన ఖాళీస్థానమునకు శ్రీ అడ్డులపల్లి వెంకటసుబ్రహ్మణ్యం చౌదరిగారు మున్సిపల్ వైస్ చైర్మెనుగ ఏకగ్రీవముగ నెన్నబడిరి.

(స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో దొంగతనం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 1:—

తాడేపల్లిగూడెం గ్రామకాపురస్తులగు కట్టా సుబ్బమ్మ యింటికి పెద్ద కన్నము త్రవ్వి దొంగలు యింటిలో ప్రవేశించి సుమారు రు 1000 లు కిమ్మతగల వెండి, బంగారు వస్తువులు దొంగిలించుకొనిపోయిరి. స్థానిక పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు.

ఆగస్టు 1:—ఏలూరు డిప్యూటీ కలెక్టరు శ్రీయుత వి. వి. శేషగిరిరావు నాయుడుగారు, బెజవాడ గ్రేయిన్ పర్చేజింగు ఆఫీసరుగాను తాడేపల్లిగూడెం గ్రేయిన్ పర్చేజింగు ఆఫీసరుగాయున్న శ్రీయుత కె. యతిరాజుగారు ఏలూరు డిప్యూటీ కలెక్టరుగాను బదిలీకావించిన వారి గౌరవార్థం [illegible] ప్రముఖులు పాల్గొనియున్నారు. అల్పాహారము దొంగిరి.

మద్రాసు కార్పొరేషను

చెన్నపురి, ఆగస్టు 4:—

రావు బహదూర్ పి. తౌదులింగం మొదలయ్యగారు అధ్యక్షతను నిన్న సాయంత్రం రిప్పన్ భవనములో మద్రాసు కార్పొరేషను సమావేశం జరిగెను. బెజవాడ మునిసిపల్ కౌన్సిలు ప్రెసిడెంటూ, కౌన్సిలు ఇతర ఉద్యోగులందరూ మేయరు గ్యాలరీలో కూర్చున్నారు.

శ్రీ దామోదరం సాయుడుగారి ప్రతిపాదనపై డా॥ నియంగుల్లాగారు బలబరచిన మీదట జిన్నాగారిపై సంతాపచర్యను ఖండిస్తు, ఆయన తప్పించుకున్నందుకు అభినందనాలు అందజేస్తూ సభవారు తీర్మానించారు.

ఫెరుబ్రిజేడు ఉద్యోగులకు వాలీనా రు. 45,500 వారి ఖర్చుక్రింద రూ 26,500 సభవారు మంజూరు చేశారు.

మద్రాసు ఎలిమెంటరీ ఎడ్యుకేషను ఆక్టు నిర్బంధ తీర్మానబంధనలు యుద్ధానంతరం వరకు ఆపివేయుటకు తీర్మానించారు.

టెలిఫోనుకంపెనీని భారత ప్రభుత్వం తీసుకున్నందువల్ల వచ్చే 10,000 భారతప్రభుత్వం భరించాలని తీర్మానించారు.

నగరంపిట్టుకు ఒక కమిటీ

నగరమంతటికీకూడా యిట్టికమిటీ యొకటి యుండును. దీనికి కలెక్టరు అధ్యక్షుడుగను నగరకమిషనరు ఆఫీసరు అధికారిత్యా కార్యదర్శిగను నుండును మదరాసు మేయరు ఒక టోకువ్యాపారస్థుల ప్రతినిధి ఒక చిల్లరవ్యాపారస్థుల ప్రతినిధి సంస్థలతరఫున ఒకడు సరకు ఉపయోగించేవారి తరఫున ఇద్దరు కమిటీలో సభ్యులుగా నుందురు.

చెన్నపురి 7 సర్కిళ్లుగా విభజింపబడియున్నది. ఈ సర్కిళ్ల కమిటీలకు ఒక్కొక్కదానికి యిద్దరు కార్పొరేషను సభ్యులను నామినేటుచేయుమని ప్రభుత్వం వారు మేయరును కోరియున్నారు.

రేషనింగుకుగాను నగరమున అనధికారకమిటీలు

మదరాసు, ఆగస్టు 4:—

ఆహారపదార్థాల రేషనింగు కార్యక్రమము చాలుగానే నిమిత్తం విలేజ్సు కమిటీతోబాటు చెన్నపురమున అనధికార కమిటీలను ఏర్పాటు చేయవచ్చునని మదరాసు ప్రభుత్వం ఉత్తరవు చేసియున్నది. ఈకమిటీలలో యీ క్రింది సభ్యులుందురు. సర్కిలు ఆఫీసర్లు అధ్యక్షులుగాను, మేయరు నామినేటు చేసే యిద్దరు కార్పొరేషను సభ్యులను వ్యాపారస్థుల తరఫున యిద్దరు సభ్యులను సంస్థలతరఫున ఒక సభ్యుడును సరకు ఉపయోగించేవారి తరఫున ఒక సభ్యుడును కమిటీలో నుందురు. ఈ కమిటీసభ్యులు కార్డులు నియమించును.

బంట్రోతు ఆకస్మిక మరణం

మౌంటురోడులో ఒక కంపెనీ ఘారాక్ బంట్రోతు గుల్ బహదూరు అను 24 యేండ్లవాడు నిన్న మౌంటురోడు యందలి పాత పోలీసుస్టేషనుకు తపాలాఫీసువద్ద నొక మిలిటరీలారీ తగిలి వెంటనే చనిపోయెను. పోలీసు యీ విషయమున దర్యాప్తు చేస్తున్నారు.

హాండీపరీక్షలు

దక్షిణభారత హిందీప్రచార సభ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలు ఈ నెల 22 వ తేదీనను ప్రవేశపరీక్ష 21 వ తేదీనను రాష్ట్రభాష విశారద విశేషయోగ్యతాపరీక్షలు 21, 22 తేదీలందు జరుగును.

కీ॥ శే॥ ఎం. అక్కన్న చెట్టిగారు

శ్రీ ఎం. అక్కన్న చెట్టిగారు గత శనివార మాదయము మాలైయందు స్వర్గస్థులైన పరలోకప్రాప్తి నొందిరి. వీరు స్థానిక నేతలలో ప్రముఖులలో నొకరు.

అఖిలభారత వాతావరణం

పూనా, ఆగస్టు 4:—

(1) అత్యధిక (2) అల్పోష్ణతలు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు జూలై 31 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	73	80	0
బొంబాయి	84	76	0.4
కలకత్తా	92	78	0.2
కాన్పూరు	91	78	0
[illegible]కం	81	75	5.0
డార్జిలింగ్	82	59	0
ఢిల్లీ	0	0	0
డీసా డెక్	86	75	—
జకోబాబాద్	104	85	[illegible]
కరాచి	83	76	—
గోరఖ్పూరు	97	82	0
జబల్పూరు	92	81	0
మదరాసు	95	79	0
నాగపూరు	89	74	0
పాట్నా	94	81	0
పెషావరు	95	72	0
[illegible]	79	64	0.[illegible]
[illegible]	71	60	0.2

మీ జాతక ఫలాలు
శాస్త్రాన్ని అనుసరించి కాలంలేకుండా వ్రాయుడి.
పూర్తి జాతకం ద్వారా భావఫలాలూ, దశాంతర్దశలతో ... రు. 10-0-0
ఒక్కదశకు అంతర్దశలతో ... ... రు. 5-0-0
సంవత్సరానికి ... ... రు. 1-0-0
గోచారం మాసవారీగా సంవత్సరమునకు ... ... రు. 3-0-0
మీ జాతకచక్రం గాని, వేళతో జనవతేదీగాని ఉత్తరం వ్రాయువేళగాని వ్రాయండి.
వి. కె. శర్మ, శర్మ జ్యోతిషాలయం, విశాఖపట్నం.

క్షయరోగ సంజీవిని
భారత ఆయుర్వేదఫార్మసీ, ధర్మవరము (అనంతపురంజిల్లా)
నిరాశకు చోటులేదు అన్ని క్షయములను మాన్పును
నూటికి నూరుపాళ్లు గుణమిచ్చినది. బంగారు మృత్యములు మొదలుసవి చేరినయౌషధము 10 దినాలకు రు. 25లు 20 ది. రు. 45; 30 ది. రు. 65లు 40 ది. రు. 80 లు. అర్డరుతో 1/4 అడ్వాన్సు పంపవలెను. ఔషధముతోపాటు వివరములు తెల్పబడును.
భిషక్శిరోమణి షేక్ ముష్కీన్ వలీసాహెబ్.

మీ శరీరమును మిసమిసలాడునట్లుంచుకొనుడు...
పియర్సు సౌందర్యదికిత్సా రహస్యము సర్వసాధారణమైనదే. మీ చర్మాన్ని శుభ్రపరచి మృదులపరచి, బలపర్చును. పియర్సు యొక్క పుష్కలమైన నురుగు మీ రోమ కూపాలలోకి చొచ్చుకొని, వాటిలోని కల్మషాన్నంతా పోగొట్టును. అందులో కలసిన గ్లిసరిన్ మీ శరీరానికి హాయిగొలిపి, సూక్ష్మమైన పగుళ్లను పోగొట్టును. చర్మానికి స్వాస్థ్య అందమును, మృదుత్వమును చేకూర్చును. అటువంటి పియర్సు, మనోహరమైన సువాసనను, చలువదనాన్ని కలిగించును.
పియర్సు సబ్బు


REG. 29-168 A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 4:—

(581 ఫా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

గ్రోత్తరకం మెషిక్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	83-12-0 85-4-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాపులేదు
ఎక్స్‌పెల్లర్	162-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-10-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం	195-0-0

పత్తి

కాన్పూరు	48-15-8 46-5-9

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, ఆగస్టు 4:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
14/2 నిప్పాన్ చలవరకం	34-8-0
జపాను రెయాన్ నూలు (సింగిలు)	
(10 పౌనుల కట్ట) 150 (ఏ)	స్టాపులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలి ఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాపులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	19-4-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	24-4-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	21-12-0
80 నెం (5 పౌనులు)	29-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాపులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	18-0-0
40 నెం కామధేను (10 పౌ)	23-8-0
40 నెం కొచిన్ (10 పౌనులు)	స్టాపులేదు
30 నెం పయనీరు (5 పౌ)	23-0-0
40 నెం కొతారి	22-8-0
60 నెం ధనలక్ష్మి (5 పౌ)	స్టాపులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	,,
80 నెం.	30-0-0
100 నెం. పయనీరు ,,	స్టాపులేదు
,, ,, ఇతర రకాలు	55-0-0
28 నెం (10 పౌ)	20-0-0
30 నెం ,,	20-8-0
32 నెం ,,	21-4-0

రూ. 100/- బహుమతి
సిద్ధయంత్రం (గవర్నమెంటు రిజిస్టర్డు) ధరించినచో పరికరణశక్తి చేకూరును. ఖరీదు వెండిదిరు 3/- బంగారు రు 2/8/- బంగారు రు 11/-
లక్ష్మీయంత్రం: వ్యాపారంలో లాభం, లాటరీలోను, పరీక్షలలోను, న్యాజ్యంలోను జయం కలిగించి, నవగ్రహాలను సంతృప్తి పరచును. అది కష్టాలనుంచి కాపాడును. రాగిది రు 2/8/- వెండిదిరు 3/- బంగారు రు 11/-
SHRI AJGABI MAHADEB KUTI,
No. 1010, P.O. KATRISARAI, GAYA.

తిరుపతి పాఠకులకు
తిరుపతిలో 1-8-48 నుండి శ్రీ కె. శ్రీనివాసన్ గారి స్థానే శ్రీ యస్. నారాయణస్వామిగారిని వారి స్వంతభాగ్యతపై ఆంధ్రదిన, వార, భారతిపత్రికలను విక్రయించుటకు మా న్యూస్ వెండరుగ నియమించడమైనది.
మేనేజరు, ఆంధ్రపత్రిక.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
జీవిత తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
(తృతీయ ముద్రణము)
కడ్డగుటైండు వెల రూ. 2-0-0.
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అన్ రిజి